# రాజ్య సంస్కరణ

TGBIL/26/A6717 RAJYA SAMSKARANA తెలుగు దినపత్రిక

'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

మేడ్చల్ మల్కాజిగిరి ‖ సంపుటి : 1 ‖ సంచిక : 10 ‖ సోమవారం ‖ 24.08.2026 ‖ పేజీలు : 8 ‖ వెల రూ. 2

Medchal Malkajgiri ‖ Volume: 1 ‖ Issue: 10 ‖ Monday ‖ 24.08.2026 ‖ Pages: 8 ‖ Rate: 2


చిన్న ఇష్యూ కాదు...

## పెద్దదే!

చిన్నారెడ్డి వివరణపై మేఘారెడ్డి ఫైర్





వనపర్తి కాంగ్రెస్‌లో టికెట్ వివాదం మరింత ముదురుతోంది. తనపై సీనియర్ నేత చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్య లపై క్రమ శిక్ష ఓణ కమిటీకి ఇచ్చిన వివరణతో తాను సంతృప్తి చెందలే దని ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పష్టం చేశా రు. చిన్నారెడ్డి తనపై చేసిన ఆరోప ణలకు సమాధానంగా ఇచ్చిన వివరణ లో వాస్తవాలు లేవని, అన్నీ అబద్ధాలే నని ఆయన వ్యాఖ్యాని ంచారు. తనపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు చిన్నారెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి ందేనని డిమాండ్ చేశారు. ఇప్పటికే క్రమశిక్షణ కమిటీకి ఆడియో, వీడియో ఆధారాలను సమర్పించినట్లు మేఘారెడ్డి వెల్లడించారు. కమిటీ మరోసారి విచారణకు పిలిస్తే తన వాదనను పూర్తి వివరాలతో వినిపిస్తానన్నారు. ఇదే సమయ ంలో చిన్నారెడ్డిపై రాజకీయంగా కూడా విమర్శలు గుప్పించారు.

- 5లో...



కొండాకు ఖర్గే అపాయింట్మెంట్‌పై

# రేవంత్ గరంగరం

ఆ మంత్రే ఏఐసీసీ చీఫ్ అపాయింట్మెంట్ ఫిక్స్ చేశారా?

గతంలోనూ సురేఖ వ్యవహారాన్ని సెటిల్ చేసిన ఆ మంత్రి

మంత్రి మధ్యవర్తిత్వంపై సీఎంకు ఇంటెలిజెన్స్ రిపోర్ట్

హాట్ హాట్‌గా సురేఖ వ్యవహారం

ఏఐసీసీ చీఫ్ ఖర్గేతో కొండా భేటీ



- 5లో...



అన్నీ చెప్తా

అమెరికా పర్యటన రద్దు..

రేవంత్ సంచలన వ్యాఖ్యలు

ఈసారి నేనేం చేయలేను

## లక్ష్మణ రేఖ దాటితే అంతే!

కొండా సురేఖపై చర్యలు

టీపీసీసీ మహేష్ గౌడ్ సూచనలు




కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మిత వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రకంపనలు రేపుతున్న వేళ టీపీసీసీ అధ్యక్షు డు మహేష్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నియమాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

- 5లో...



కొండా సురేఖపై

## కుట్ర లేదు

అనవసర ప్రచారం: మంత్రి శ్రీహరి



## దమ్ముంటే తెలంగాణకు రండి

- 5లో...

ఇక్కడ పెట్టండి ఛాత్రోంకీ గూంజ్

రాహుల్‌కు టీబీజేపీ చీఫ్ సవాల్

తెలంగాణలో విద్యార్థుల సమస్య లపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమం నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు సవాల్ విసిరారు. ఢిల్లీలో మాట్లాడు తూ తెలంగాణకు రాహుల్ వస్తే విద్యార్థులే ఆయనను నిలదీస్తారని, గతంలో హైదరాబాద్‌కు వచ్చిన సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను ఆయను మరిచిపోయారని విమర్శించారు.



- 5లో...

## కొండా సురేఖ మాజీ ఓఎస్డీ డ్రైవర్ సుమంత్ అరెస్ట్

హైదరాబాద్‌లో మాజీ మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్‌కు సంబంధి ంచిన డ్రైవర్‌ను పోలీసులు దాడి, బెదిరింపులు, రూ.10 కోట్ల వసూళ్ల ఆరోపణల కేసులో అరెస్ట్ చేశారు. ఆదివారం తెల్లాపూ ర్‌లోని సుమంత్ నివాసం సమీపంలో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## బేగంపేట డీవీ మనోర్ హోటల్ చైర్మన్‌పై లైంగిక వేధింపుల కేసు



- 3లో...

## ఆరోగ్యశ్రీ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు

సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన హరీశ్ రావు

సిద్దిపేటలో రూ.24 కోట్ల బకాయిలు

## తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో జనసేన

- 5లో...

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్రీనివాసరావు

ముందుగానే అభ్యర్థి ప్రకటన.. పవన్ వ్యూహం

మాజీ హెల్త్ డైరెక్టర్‌పై జనసేన ఆశలు





రాజకీయాల్లో ప్రయోగాలు చేయడం కొత్త కాదు.. కానీ రాజకీ యాన్ని ప్రయోగశాలగా మార్చి, కొత్త దారిని వెతకడం మాత్రం అందరి వల్లా కాదు! తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత ఇప్పుడు అలాంటి ప్రయత్నానికే తెరతీశారు.

- 3లో...

## సీజన్డ్ పొలిటీషియన్.. సరికొత్త ఈక్వేషన్

ఆమె ఒక అద్భుతం.. రాజకీయాల్లో కొత్త ప్రయోగం!..

టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల వ్యూహం



## మల్లారెడ్డి కాలేజీపై కేసు నమోదు

టాక్సిక్ ఈవెంట్‌లో ప్రమాద ఘటన

నలుగురికి గాయాలు.. విద్యార్థికి ఫ్రాక్చర్

యశ్ ప్రసంగం రెండుసార్లు నిలిపివేత

హైదరాబాద్ మేడ్చల్‌లో జరిగిన 'టాక్సిక్' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో నలుగురు గాయపడిన ఘటనపై సైబరాబాద్ పోలీసులు కేసు నమో దు చేశారు. మల్లారెడ్డి యూనివర్సిటీ యాజ మాన్యం, ఈవెంట్ మేనేజర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో నటుడు యశ్ వేదికపై మాట్లాడుతున్న సమయంలో సౌండ్ బాక్స్ వ్యవస్థకు సంబంధించిన స్టాండ్ ఒక్క సారిగా కూలిపోయింది. మెరుగైన దృశ్యం కోసం కొందరు అభిమానులు సౌండ్ సిస్టమ్ స్టాండ్‌పైకి ఎక్కడంతో ఈ ప్రమాదం జరిగి నట్లు పోలీసులు ప్రాథమికంగా తెలిపారు.

- 5లో...

ఆటో కార్మిక సంఘాలతో

## చర్చలు సఫలం

సమ్మెకు ముందే ప్రభుత్వం కీలక నిర్ణయం

ఆర్థిక సాయం, ఛార్జీల పెంపుపై ప్రధాన డిమాండ్లు

ప్రభుత్వ యాప్, బైక్ ట్యాక్సీలపై చర్యలు

తెలంగాణలో ఆటో, క్యాబ్ కార్మికుల సమ్మెకు ముందే ప్రభుత్వం చర్చల ద్వారా సమస్యను పరిష్కరించింది. ఆటో కార్మిక సంఘాల జేఏసీతో మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికుల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో ఆదివారం అర్ధరాత్రి నుంచి చేపట్టాలని నిర్ణయించిన నిరవధిక సమ్మెను విరమిస్తున్నట్లు సంఘాల నేతలు ప్రకటించారు.



- 3లో...



జైస్వాల్ వివాదంపై

## కోచ్ కీలక వ్యాఖ్యలు

ఫెర్నాండోతో ఘర్షణపై స్పందించిన కోటక్

శ్రీలంకతో రెండో టెస్టులో భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్, పేసర్ అసిత ఫెర్నాండో మధ్య చోటుచేసుకున్న వివాదంపై టీమిండియా బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ స్పందించారు. తొలి సెషన్‌లో 45 పరుగుల వద్ద జైస్వాల్‌ను ఫెర్నాండో ఔట్ చేసిన తర్వాత అతడికి సెండ్‌ఆఫ్ ఇవ్వడంతో జైస్వాల్ వెనక్కి తిరిగి పేసర్‌తో వాగ్వాదానికి దిగాడు.

- 8లో...

## అనసూయ అంతులేని వ్యథ



ప్రశ్న వెనుక అసలు బాధ ఇదే..!

మూడేళ్లుగా వెంటాడుతున్న ప్రశ్న

భర్త చనిపోయిన తర్వాత మహిళ జీవితంలో ఏం మారాలి? బొట్టు, గాజులు, గజ్జెలు తీసేయడం తప్పనిసరేనా? ఇదే ప్రశ్న ఇప్పుడు సినీ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ వ్యాఖ్యలతో మరోసారి చర్చకు వచ్చింది. సోషల్ మీడియాలో ఆమె చేసిన ఓ వీడియో సాధారణ పోస్టుగా మొదలై, మహిళల వ్యక్తిగత స్వేచ్ఛపై పెద్ద చర్చకు దారితీసింది. మూడేళ్ల క్రితం తన తండ్రిని కోల్పోయిన తర్వాత తల్లి జీవితంలో వచ్చిన మార్పు తనను వెంటాడుతోందని అనసూయ చెప్పడం ఈ వ్యాఖ్యలకు అసలు నేపథ్యంగా నిలిచింది. భర్త మరణంతో తన తల్లి బొట్టు, గాజులు, గజ్జెలు వదిలేయడం చూసిన అనసూయ.. ఈ ఆచారం ఎందుకు కొనసాగుతోందన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. బొట్టు, గాజులు వంటి అలంకరణలను మహిళలకు పరిచయం చేసేది అమ్మలు, అమ్మమ్మలేనప్పుడు.. వాటిని భర్తతో మాత్రమే ఎందుకు ముడిపెడుతున్నారన్నది ఆమె ప్రధాన ప్రశ్న. సంప్రదాయాలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేస్తూనే, ఒక మహిళ ఎలా ఉండాలన్నది ఆమె వ్యక్తిగత నిర్ణయంగా ఉండాలని అనసూయ చెప్పడం ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశంగా మారింది.

- 3లో...

## హాట్ హాట్ గా సురేఖ వ్యవహారం

### ఏఐసీసీ చీఫ్? ఖర్గేతో కొండా భేటీ



కాంగ్రెస్‌లో కొండా సురేఖ వ్యవహారం వేడెక్కుతున్న వేళ ఆమె పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో బెంగళూరులో భేటీ అయ్యారు. మధ్యాహ్నం జరిగిన ఈ సమావేశంలో తనకు సంబంధించిన వివాదంతో పాటు పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఖర్గేతో అన్ని విషయాలు మాట్లాడినట్లు సురేఖ తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను కలిసేందుకు ప్రయత్నించినా అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని, అందుకే నేరుగా ఖర్గేను కలవడానికి బెంగళూరు వెళ్లినట్లు ఆమె వెల్లడించారు. ఇదే సమయంలో విమానాశ్రయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు సురేఖకు ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా తాను బెంగళూరు వెళ్తున్న విషయాన్ని బీజేపీ నేతకు సురేఖ చెప్పినట్లు సమాచారం. ప్రస్తుతం కాంగ్రెస్‌లో తనపై జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఖర్గేతో సురేఖ భేటీకి రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. తన వాదనను పార్టీ అగ్రనేత దృష్టికి తీసుకెళ్లేందుకు ఆమె ఈ సమావేశాన్ని ఉపయోగించుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర నాయకత్వం నుంచి స్పందన రాకపోవడంతో నేరుగా పార్టీ జాతీయ అధ్యక్షుడిని కలవడం ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ భేటీ అనంతరం సురేఖ తదుపరి రాజకీయ అడుగులు ఎలా ఉంటాయన్న దానిపై ఆసక్తి నెలకొంది.ం

## కొండా సురేఖపై కుట్ర లేదు

### అనవసర ప్రచారం: మంత్రి శ్రీహరి



కొండా సురేఖ వివాదం తెలంగాణ కాంగ్రెస్‌లో రాజకీయ వేడిని పెంచుతున్న వేళ మంత్రి వాకిటి శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖపై కుట్ర చేయాల్సిన అవసరం ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన ఘాటు వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీలో అసం తృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో మంత్రి స్పందించారు. పార్టీకి నష్టం కలిగించే పరిస్థితులు ఏర్పడితే పీసీసీ తగిన చర్యలు తీసుకుం టుందని పేర్కొన్నారు. వ్యక్తిగత స్థాయిలో ఎవరి మధ్య విభేదాలు ఉన్నా అవి పార్టీ ప్రయోజనాలను దెబ్బతీయకూడదని సూచించారు. పార్టీ ఉంటేనే నేతలకు రాజకీయ గుర్తింపు ఉంటుందని, పార్టీ లేకుంటే ఎవరూ ఉండరని శ్రీహరి వ్యాఖ్యానించారు. పెద్దరికం వహించే సమయంలో ఓపిక, సంయమనం అవసరమని అన్నారు. కొండా సురేఖపై మెజారిటీ ఎమ్మెల్యేలు చర్యలు తీసుకోవాలని పట్టుబడుతున్నారన్న ప్రచారం నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ వివాదంపై దృష్టి సారించినట్లు సమాచారం. మరోవైపు కొండా కుటుంబం చేసిన వ్యాఖ్యలతో పార్టీకి ఇబ్బంది కలుగుతోందని పలువురు కాంగ్రెస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే కొండా సురేఖపై రాజకీయ కుట్ర జరుగుతోందన్న వాదనను శ్రీహరి కొట్టిపారేశారు. పార్టీ క్రమశిక్షణ, ప్రయోజనాలే అందరికంటే ముఖ్యమని ఆయన సంకేతమిచ్చారు.

## ఈసారి నేనేం చేయలేను

## లక్ష్మణ రేఖ దాటితే అంతే!

### కొండా సురేఖపై చర్యలు..పీసీసీ మహేష్ గౌడ్ సూచనలు



కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మిత వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రకంపనలు రేపుతున్న వేళ టీపీసీసీ అధ్యక్షు డు మహేష్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నియమాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో జరిగిన చిట్‌చాట్‌లో మా ట్లాడిన ఆయన.. గతంలో కొండా సురేఖను తాను కాపాడానని, అయితే ఇప్పుడు పరి స్థితులు వేరుగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. "అవకాశం ఉంటే ఇప్పుడు కాపాడే పరిస్థితి లేదు" అన్న ఆయన వ్యాఖ్యలు పార్టీలో చర్చకు దారితీశాయి. కొండా సుస్మిత పార్టీ లైన్ దాటి నేరుగా ఆరోపణలు చేశారని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఇదే అంశంలో అనిరుధ్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి నేరుగా విమర్శలు చేయలేదని చెప్పారు. పార్టీ నేతలకు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని బహిరంగంగా కాకుండా అంతర్గతంగా చర్చించుకోవాలని సూచించారు. ఇందుకోసం పార్టీలో వివిధ కమిటీలు ఉన్నాయని, అవసరమైతే ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లవచ్చని తెలిపారు. ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ పరిశీలన పూర్తయ్యాకే కొండా సురేఖపై తదుపరి చర్యలపై నిర్ణయం ఉంటుందని మహేష్ గౌడ్ వెల్లడించారు. కాంగ్రెస్ నియం తృత్వ పార్టీ కాదని, నేతలకు మాట్లాడే స్వేచ్ఛ ఉందని చెబుతూనే, ఇష్టానుసారం బహిరంగ వ్యాఖ్యలు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. దీంతో కొండా సురేఖ వ్యవహారంలో పార్టీ అధిష్ఠానం తదుపరి నిర్ణయంపై ఉత్కంఠ పెరిగింది.

## కొండా సురేఖ మాజీ ఓఎస్‌డీ

## డ్రైవర్ సుమంత్ అరెస్ట్



హైదరాబాద్‌లో మాజీ మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్‌డీ సుమంత్‌కు సంబంధించిన డ్రైవర్‌ను పోలీసులు దాడి, బెదిరింపులు, రూ.10 కోట్ల వసూళ్ల ఆరోపణల కేసులో అరెస్ట్ చేశారు. ఆదివారం తెల్లాపూర్ లోని సుమంత్ నివాసం సమీపంలో డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. తనను కొందరు వ్యక్తులు ఇనుప రాడ్లతో దాడి చేసి బెదిరించారని, అనంతరం రూ.10 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా సుమంత్‌తో పాటు ప్రశాంత్, రాము, కార్తిక్, అరుణ్‌కుమార్ రెడ్డి, మహేందర్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 109 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్న పోలీసులు, ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలపై వివిధ కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ఒకరిని అరెస్ట్ చేయగా, కేసులో మిగిలిన వ్యక్తుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారిపై దాడి, భారీ మొత్తంలో డబ్బు డిమాండ్ చేసినట్లు వచ్చిన ఆరోపణలు కావడంతో ఈ కేసు ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఆరోపణలు దర్యాప్తులో తేలాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు.

# కొండాకు ఖర్గే అపాయిట్మెంట్‌పై రేవంత్ గరంగరం

### ఆ మంత్రే ఏఐసీసీ చీఫ్ అపాయింట్మెంట్ ఫిక్స్ చేశారా?

### గతంలోనూ సురేఖ వ్యవహారాన్ని సెటిల్ చేసిన ఆ మంత్రి

### మంత్రి మధ్యవర్తిత్వంపై సీఎంకు ఇంటెలిజెన్స్ రిపోర్ట్

కొండా సురేఖకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అపాయింట్‌మెంట్ ఎలా దక్కిందన్నది ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. గతంలోనూ సురేఖకు సంబంధించిన వివాదాన్ని చక్కదిద్దడంలో కీలకంగా వ్యవహరించిన ఓ మంత్రి ఈసారి కూడా మధ్యవర్తిత్వం వహించారా అనే చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇంటెలిజెన్స్ ద్వారా సమాచారం చేరినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఇప్పటికే సురేఖ కుటుంబానికి సంబంధించిన వ్యాఖ్యలపై పార్టీ క్రమశిక్షణా కమిటీ దృష్టి పెట్టిన నేపథ్యంలో, నేరుగా ఖర్గే ఆమెను పిలిచి మాట్లాడటం వెనుక అధిష్ఠానం ఉద్దేశం ఏమిటన్నది ఆసక్తికరంగా మారింది. గతంలోనూ సురేఖకు మద్దతుగా నిలిచిన కీలక



మంత్రి చొరవతో ఈ భేటీకి మార్గం సుగమమైనట్లు కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇటీవల సురేఖపై పార్టీ క్రమశిక్షణా చర్యల అంశం చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో ఖర్గేతో భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఓవైపు పార్టీ క్రమశిక్షణా కమిటీ వ్యవహారాన్ని అంతర్గతంగా పరిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతుంటే, మరోవైపు సురేఖను పిలిచి ఖర్గే మాట్లాడటం వెనుక రాజకీయ సంకేతాలు ఉన్నాయన్న చర్చ మొదలైంది. తనపై కొందరు నేతలు కావాలనే టార్గెట్ చేస్తున్నారని సురేఖ ఇప్పటికే అధిష్ఠానానికి లేఖ ద్వారా వివరించిన నేపథ్యంలో ఈ భేటీ మరింత ఆసక్తిని రేపుతోంది. ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు కూడా చర్చకు దారితీశాయి. సీఎంగా తనకు విలువ లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న భావనను ఆయన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలతో తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలపై మరోసారి చర్చ మొదలైంది.




## అన్నీ విషయాలు చెప్తా

### అమెరికా పర్యటన రద్దు.. రేవంత్ సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై స్పందించారు. లండన్‌లో తనకు లభించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అందించిన బలమైన మద్దతును ప్రత్యేకంగా ప్రస్తావించారు. అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడంపై ఖర్గే తనకు అండగా నిలిచారని, పార్టీ నేతలు, దేశ వ్యాప్తంగా ప్రజలు కూడా మద్దతు తెలిపారని రేవంత్ పేర్కొన్నారు. జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశంలో తనకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. లండన్‌లో ఇప్పటికే నిర్ణయించిన అన్ని సమావేశాలు, కార్యక్రమాలను పూర్తి చేసుకున్నానని వెల్లడించారు. గత మూడు రోజులుగా లండన్‌లో తనకు లభించిన అపూర్వమైన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. అసలు షెడ్యూల్ ప్రకారం లండన్ నుంచి బోస్టన్ వెళ్లాల్సి ఉండగా, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ అమెరికా పర్యటనకు 'రాజకీయ కారణాలతో' అనుమతి నిరాకరించడంతో ఇక నేరుగా హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నట్లు వెల్లడించారు. మరికొద్ది గంటల్లో స్వదేశానికి బయలు దేరనున్నట్లు తెలిపారు. అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణ, దాని వెనుక కారణాలు, కేంద్రం వైఖరిపై హైదరాబాద్ చేరుకున్న తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీంతో సీఎం అమెరికా పర్యటన రద్దు అంశం తెలంగాణ రాజకీయాల్లో మరింత చర్చకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

## లండన్‌లో ఎన్నారైలతో రేవంత్ భేటీ



లండన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అక్కడి తెలుగు ఎన్నారైలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి నిర్వహించిన ఈ భేటీలో తెలంగాణ అభివృద్ధి, పెట్టుబడులు, రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలపై ఎన్నారైలతో సీఎం ముచ్చటించారు. ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన తెలుగు సమాజం తెలంగాణకు బలమైన భాగస్వామి గా నిలవాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణను ప్రపంచ స్థాయి ఆర్థిక, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయాణంలో ప్రవాస తెలంగాణవాసులు క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని కోరారు. 'తెలంగాణ రైజింగ్'కు ఎన్నారైలు అంబాసిడర్లుగా వ్యవహరించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, పరిశ్రమల విస్తరణ, ఐటీ రంగంలో అభివృద్ధి వంటి అంశాలను ప్రపంచానికి చాటడంలో ప్రవాసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉన్న తెలుగు సమాజంతో తెలంగాణకు ఉన్న అనుబంధం రాష్ట్రానికి ఎంతో బలమని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణను ప్రపంచానికి చేరువ చేయడంతో పాటు ప్రపంచ పెట్టుబడులను తెలంగాణకు తీసుకురావడమే లక్ష్యంగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. 'తెలంగాణ రైజింగ్'ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ఎన్నారైల సహకారం అవసరమని సీఎం స్పష్టం చేశారు.



## కొండా సురేఖకు ఓబీసీ సంఘం అండ

తెలంగాణ మంత్రి కొండా సురేఖకు ఆలిండియా ఓబీసీ సంఘం బహిరంగ మద్దతు ప్రకటించింది. ఆమె బీసీ మంత్రి కావడంతోనే కొందరు కావాలనే రాజకీయ కుట్రలు చేస్తున్నారని సంఘం ఆరోపించింది. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలపై కొండా సురేఖ ఇప్పటికే వివరణ ఇచ్చినా నోటీసులు జారీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ నేతలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, చిన్నారెడ్డి బహిరంగంగా విమర్శలు చేసినా వారికి నోటీసులు ఇవ్వలేదని, కొండా సురేఖ కుమార్తె వ్యాఖ్యల విషయంలో మాత్రం చర్యలు తీసుకోవడం వివక్షకు నిదర్శనమని విమర్శించింది. మంత్రి కొండా సురేఖకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నివాసాన్ని ముట్టడిస్తామని ఓబీసీ సంఘం హెచ్చరించింది. కాంగ్రెస్‌లో కొందరు నేతలు స్వప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇదిలా ఉంటే, తనను కావాలనే టార్గెట్ చేస్తున్నారని పేర్కొంటూ కొండా సురేఖ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి మరో లేఖ రాశారు. తన కుమార్తె వ్యాఖ్యలపై ఇప్పటికే వివరణ ఇచ్చినా కొందరు నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ రెండో లేఖను పరిశీలిస్తామని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి తెలిపారు. వెనుక ఎవరున్నారనే అంశంపై ఇప్పుడే చెప్పాల్సిన అవసరం లేదని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.

## తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో జనసేన

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్రీనివాసరావు

### ముందుగానే అభ్యర్థి ప్రకటన.. పవన్ వ్యూహం



తెలంగాణలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై జనసేన ఇప్పటి నుంచే ఫోకస్ పెట్టింది. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి డాక్టర్ గడల శ్రీనివాసరావును అభ్యర్థిగా పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఇతర పార్టీల కంటే ముందుగానే అభ్యర్థిని ఖరారు చేయడం ద్వారా ఎన్నికల కార్యాచరణకు జనసేన శ్రీకారం చుట్టింది. వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రచారం, ఓటర్ల నమోదు, పార్టీ శ్రేణుల సమన్వయంపై ముందస్తుగా దృష్టి పెట్టే అవకాశం ఏర్పడింది. పార్టీ నేతలు నేమూరి శంకర్ గౌడ్, రామ్ తాళ్లూరి ప్రతిపాదనతో శ్రీనివాసరావు పేరును అధిష్ఠానం పరిశీలించి ఆమోదించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**మాజీ హెల్త్ డైరెక్టర్‌పై జనసేన ఆశలు**

గడల శ్రీనివాసరావు గతంలో తెలంగాణ ప్రజారోగ్య సంచాలకుడిగా పనిచేశారు. వైద్య, పరిపాలనా రంగాల్లో ఆయనకు ఉన్న అనుభవాన్ని జనసేన ప్రధానంగా పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. పట్టభద్రులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తూ ఎన్నికల బరిలోకి దిగాలని పార్టీ భావిస్తోంది. పదవీకాలం మార్చిలో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల వేడి క్రమంగా పెరుగుతోంది. బలమైన పోటీ ఇవ్వడమే లక్ష్యంగా జనసేన ముందస్తు వ్యూహంతో అడుగులు వేస్తోంది. పవన్ కల్యాణ్ ఆమోదంతో అభ్యర్థి ప్రకటన జరగడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచింది.

## ఎంగిలి విస్తరాకుల కోసం ...

## కుక్కలు కొట్లాడుకున్నట్టు ఉంది

### కాంగ్రెస్ కొట్లాటపై జగదీష్ రెడ్డి ఫైర్



మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రైతులకు సాగు నీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. నాగార్జునసాగర్‌లో నీరు ఉన్నప్పటికీ సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని రైతులకు నీరు ఇవ్వడం లేదని, ఎస్ఎల్‌బీసీ కింద కూడా సాగునీటి సమస్యలు కొనసాగుతున్నాయని అన్నారు. దేవరకొండ ప్రాంత రైతులు నీటి కోసం ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ఏ పంటలు వేసుకోవాలో, ఏ సమయంలో నీరు అందిస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాగర్‌లో నీరు ఉందో లేదో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దూకితే తెలుస్తుందని జగదీష్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 518 అడుగుల నీరు ఉన్న సమ యంలోనే రైతులకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్‌లో కొనసాగుతున్న అంతర్గత విభేదాలపై కూడా ఆయన తీవ్ర వ్యాఖ్య లు చేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. భూభారతి అంశంతో సీఎం, మంత్రుల మధ్య విభేదాలు బయటపడ్డాయని అన్నారు. కాంగ్రెస్‌లో సంక్షోభానికి బీఆర్ఎస్, వైసీపీ కుట్ర కారణమంటూ కొందరు చేస్తున్న వ్యాఖ్యలను ఎద్దేవా చేస్తూ, "ఇంకా నయం.. ట్రంప్, పుతిన్ కుట్ర అని అనలేదు" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ నేతల మధ్య జరుగుతున్న కొట్లాటను "ఎంగిలి విస్తరాకుల కోసం కుక్కలు కొట్లాడుకున్నట్టు ఉంది" అంటూ జగదీష్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

## చిన్న ఇష్యూ కాదు... పెద్దదే!

### చిన్నారెడ్డి వివరణపై మేఘారెడ్డి ఫైర్

వనపర్తి కాంగ్రెస్‌లో టికెట్ వివాదం మరింత ముదురుతోంది. తనపై సీనియర్ నేత చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్య లపై క్రమ శిక్ష ణ కమిటీకి ఇచ్చిన వివరణతో తాను సంతృప్తి చెందలే దని ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పష్టం చేశా రు. చిన్నారెడ్డి తనపై చేసిన ఆరోప ణలకు సమాధానంగా ఇచ్చిన వివరణ లో వాస్తవాలు



లేవని, అన్నీ అబద్ధాలే నని ఆయన వ్యాఖ్యాని ంచారు. తనపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు చిన్నారెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇప్పటికే క్రమశిక్షణ కమిటీకి ఆడియో, వీడియో ఆధారాలను సమర్పించినట్లు మేఘారెడ్డి వెల్లడించారు. కమిటీ మరోసారి విచారణకు పిలిస్తే తన వాదనను పూర్తి వివరాలతో వినిపిస్తానన్నారు. ఇదే సమయ ంలో చిన్నారెడ్డిపై రాజకీయంగా కూడా విమర్శలు గుప్పించారు. నిజమైన కాంగ్రెస్ నేతలంతా పార్టీతోనే ఉన్నారని, కాంగ్రెస్ నేతగా చెప్పుకునే చిన్నారెడ్డి మాత్రం బీఆర్ఎస్ నేతలతో సన్నిహితంగా ఉంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలతో ఆయన సాన్నిహిత్యం కాంగ్రెస్ ప్రయోజనాల కోసమా? లేక వ్యక్తిగత ఆధిపత్యం కోసమా? అని మేఘారెడ్డి ప్రశ్నించారు. గతంలో తనకు టికెట్ డబ్బులు చెల్లించి వచ్చిందంటూ చిన్నారెడ్డి చేసిన ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వివాదం ఇప్పుడు క్రమశిక్షణ కమిటీ ముందుకు వెళ్లడంతో తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది.

# మల్లారెడ్డి కాలేజీపై కేసు నమోదు

### టాక్సిక్ ఈవెంట్‌లో ప్రమాద ఘటన



హైదరాబాద్ మేడ్చల్‌లో జరిగిన 'టాక్సిక్' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో నలుగురు గాయపడిన ఘటనపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. మల్లారెడ్డి యూనివర్సిటీ యాజమాన్యం, ఈవెంట్ మేనేజర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో నటుడు యశ్ వేదికపై మాట్లాడుతున్న సమయంలో సౌండ్ బాక్స్ వ్యవస్థకు సంబంధించిన స్టాండ్ ఒక్కసారిగా కూలిపోయింది. మెరుగైన దృశ్యం కోసం కొందరు అభిమానులు సౌండ్ సిస్టమ్ స్టాండ్‌పైకి ఎక్కడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా తెలిపారు.

**నలుగురికి గాయాలు.. విద్యార్థికి ఫ్రాక్చర్**

స్టాండ్ కూలిపోవడంతో నలుగురు గాయపడ్డారు. వారిలో ఒకరు విద్యార్థి కాగా, ఆయన కాలికి ఫ్రాక్చర్ అయినట్లు పోలీసులు వెల్లడించారు. మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు అక్కడున్న వారి కెమెరాల్లో రికార్డయ్యాయి. అనంతరం అవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈవెంట్ నిర్వహణలో భద్రతా ఏర్పాట్లు, నిర్వాహకుల బాధ్యతపై పోలీసులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

**యశ్ ప్రసంగం రెండుసార్లు నిలిపివేత**

ప్రమాదం గురించి తెలుసుకున్న యశ్ వెంటనే తన ప్రసంగాన్ని నిలిపివేసి గాయపడిన వారికి సహాయం అందించాలని నిర్వాహకులను కోరారు. "వాళ్లు బాగున్నారా? ముందు చూసుకోండి" అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కొద్దిసేపటి తర్వాత ఇతర అభిమానులు మరో సౌండ్ స్టాండ్‌పైకి ఎక్కడాన్ని గమనించిన యశ్ మరోసారి కార్యక్రమాన్ని ఆపేశారు. ప్రమాదం నేపథ్యం లో నిర్వాహకులు అప్రమత్తమయ్యారు.

## దమ్ముంటే తెలంగాణకు రండి

### ఇక్కడ పెట్టండి ఛాత్రోంకీ గూంజ్

### రాహుల్‌కు టీబీజేపీ చీఫ్ సవాల్



తెలంగాణలో విద్యార్థుల సమస్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమం నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు సవాల్ విసిరారు. ఢిల్లీలో మాట్లాడు తూ తెలంగాణకు రాహుల్ వస్తే విద్యార్థులే ఆయనను నిలదీస్తారని, గతంలో హైదరాబాద్‌కు వచ్చిన సమ యంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను ఆయన మరిచిపోయారని విమర్శించారు. తెలంగాణ విద్యార్థుల సమస్యలపై బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఎదుట రెండు రోజుల నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 12 వేల కోట్లకు చేరాయని ఆరోపించారు. బకాయిలు విడుదల కాక విద్యాసంస్థలు సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

# రియల్ లైఫ్ బ్యాట్‌మ్యాన్

## ఢిల్లీలో రాహుల్ పోస్టర్లు.. రాజధానిలో పొలిటికల్ హైప్




కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి పార్టీ శ్రేణులు వినూత్నంగా ప్రచారం కల్పించాయి. ఢిల్లీలోని కాంగ్రెస్ ఇందిరా భవన్ ప్రధాన కార్యాలయం పరిసరాల్లో రాహుల్‌ను 'రియల్ లైఫ్ బ్యాట్‌మ్యాన్'గా అభివర్ణిస్తూ పోస్టర్లు వెలిశాయి. రాహుల్ చిత్రంతో పాటు బ్యాట్‌మ్యాన్ చిత్రాన్ని ఉంచిన పోస్టర్లలో 'ది సైలెంట్ గార్డియన్', 'ఏ వాచ్‌ఫుల్ ప్రొటెక్టర్' వంటి క్యాప్షన్లు కనిపించాయి. 'లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ – ది రియల్ లైఫ్ బ్యాట్‌మ్యాన్' అంటూ మరో క్యాప్షన్‌ను కూడా ముద్రించారు.

### తెల్ల టీషర్ట్‌పై పవన్ ఖేరా కామెంట్

ఢిల్లీ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అక్షయ్ లక్రా ఆధ్వర్యంలో ఈ పోస్టర్లను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఇందిరా భవన్ ప్రవేశద్వారం, 24 అక్బర్ రోడ్‌లోని కాంగ్రెస్ కార్యాలయం, రైసినా రోడ్‌లోని భారత యువజన కాంగ్రెస్ కార్యాలయం వద్ద పోస్టర్లు కనిపించాయి. ఈ ప్రచారంపై కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం అధిపతి పవన్ ఖేరా స్పందిస్తూ "అందరు హీరోలు కేప్‌లు ధరించరు.. కొందరు తెల్ల టీషర్ట్ ధరిస్తారు" అంటూ రాహుల్ గాంధీపై ఆసక్తికర వ్యాఖ్య చేశారు. రాహుల్ సాధారణంగా తెల్ల టీషర్ట్, కార్గో ప్యాంట్‌తో కనిపిస్తారన్న విషయం తెలిసిందే.

### ఇన్‌స్టాగ్రామ్ కామెంట్‌కు కొనసాగింపేనా?

కొద్ది రోజుల క్రితం రాహుల్ గాంధీ ఇన్‌స్టాగ్రామ్‌లో నిర్వహించిన 'ఆస్క్ మీ ఎనీథింగ్' కార్యక్రమంలో ఓ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. "మీరు బ్యాట్‌మ్యాన్‌నా?" అని ఓ నెటిజన్ ప్రశ్నించగా, రాహుల్ సరదాగా స్పందించారు. "బ్యాట్‌మ్యాన్, నేను ఒకే గదిలో ఉన్నట్లు ఎవరూ ఎప్పుడూ చూడలేదు" అంటూ చమత్కరించారు. జనరేషన్ జెడ్‌తో నేరుగా మమేకమయ్యే ప్రయత్నంలో భాగంగా నిర్వహించిన ఆ కార్యక్రమంలో రాజకీయ అంశాలతో పాటు వ్యక్తిగత, సరదా ప్రశ్నలు కూడా రాహుల్‌ను ఉద్దేశించి వచ్చాయి. ఇప్పుడు ఢిల్లీలో వెలిసిన బ్యాట్‌మ్యాన్ పోస్టర్లు ఆ వ్యాఖ్యకు రాజకీయ ప్రచార రూపం ఇచ్చినట్టుగా కనిపిస్తున్నాయి.



# ఇమ్రాన్ ఖాన్‌కు వైద్యం అందించండి

## పాక్ ప్రధానికి 21 మంది మాజీ కెప్టెన్ల లేఖ

పాకిస్థాన్ మాజీ ప్రధాని, ప్రపంచకప్ విజేత కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్య పరిస్థితిపై అంతర్జాతీయ క్రికెట్ మాజీ కెప్టెన్లు స్పందించారు. ఇమ్రాన్‌కు సరైన వైద్య చికిత్స అందించడంతో పాటు ఆయన సంక్షేమాన్ని పరిరక్షించాలని పాకిస్థాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్‌ను కోరుతూ 21 మంది మాజీ కెప్టెన్లు లేఖ రాశారు. ఈ జాబితాలో భారత దిగ్గజాలు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, దిలీప్ వెంగ్‌సర్కార్ ఉన్నారు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ గ్రెగ్ చాపెల్ ఈ ప్రయత్నానికి నేతృత్వం వహించారు. ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం జైలులో ఉన్నారు. ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంపై సుప్రీంకోర్టు ఆదేశించిన వైద్య బోర్డుతో స్వతంత్రంగా పరీక్షలు నిర్వహించాలని మాజీ కెప్టెన్లు కోరారు. ఆయనకు కుడి కంటిచూపు తగ్గినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో వ్యక్తిగత వైద్యులతో కూడిన వైద్య బృందాన్ని అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యుల వారపు భేటీలను కూడా ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించాలని కోరారు. వైద్య పరీక్షల్లో సూచించే చికిత్సను ఆలస్యం చేయకుండా అందించాలని లేఖలో స్పష్టం చేశారు. పాకిస్థాన్ అంతర్గత న్యాయ వ్యవహారాలపై తీర్పు చెప్పడం తమ ఉద్దేశం కాదని, కోర్టు ఆదేశించిన వైద్య ప్రక్రియను అమలు చేయడం మానవత్వానికి సంబంధించిన కనీస బాధ్యత అని మాజీ కెప్టెన్లు పేర్కొన్నారు.

# లోక్‌సభ ప్రొరోగేషన్‌పై కాంగ్రెస్ ప్రశ్నలు

**అసాధారణ జాప్యం అంటూ అభ్యంతరం**

**డీలిమిటేషన్ బిల్లు కోసమేనని అనుమానం**

**పది రోజులైనా కాకపోవడంపై జైరాం రమేశ్ ఫైర్**



ఆగస్టు 13న వర్షాకాల సమావేశాలు సైన్ డైగా ముగిసినా.. పది రోజులు గడిచినా లోక్ సభ ప్రొరోగ్ కాకపోవడంపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. సాధారణంగా సభ సైన్ డై వాయిదా పడిన రెండు నుంచి నాలుగు రోజుల్లో ప్రొరోగేషన్ జరుగుతుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో అదే రోజున కూడా ఈ ప్రక్రియ పూర్తయిన ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. 2015లో 28 రోజులు, 2021లో 20 రోజుల పాటు ఆలస్యం జరిగిన సందర్భాలను ఆయన ప్రస్తావించారు. అయితే ప్రస్తుతం నెలకొన్న అసాధారణ జాప్యానికి కారణమేంటని ప్రశ్నించారు.

### డీలిమిటేషన్ బిల్లుపై అనుమానం

లోక్‌సభ ప్రొరోగేషన్ ఆలస్యం వెనుక కేంద్ర ప్రభుత్వ రాజకీయ వ్యూహం ఉందా అన్న అను మానాన్ని జైరాం రమేశ్ వ్యక్తం చేశారు. ముఖ్యం గా డీలిమిటేషన్‌కు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదింపజేసేందుకు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీని సమీకరించే ప్రయత్నాలు ఇంకా కొనసాగుతున్నాయా? అని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఉద్దేశించి ప్రశ్నించారు. అవసరమైన సంఖ్యాబలాన్ని కూడ గట్టే ప్రయత్నంలో భాగంగానే ప్రొరోగేషన్‌ను ఆలస్యం చేస్తున్నారా అని నిలదీశారు. అయితే ఈ ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం నుంచి అధికా రిక వివరణ వెలువడలేదు.

**ప్రొరోగేషన్ అంటే ఏంటి?**

పార్లమెంటరీ నిబంధనల ప్రకారం సైన్ డై వాయిదా సభ కార్యకలాపాలను ముగిస్తే.. ప్రొరోగేషన్ ద్వారా ఆ సెషన్ అధికారికంగా ముగుస్తుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 85(2) ప్రకారం రాష్ట్రపతి ప్రధానమంత్రి సలహాతో సభా సమావేశాన్ని ప్రొరోగ్ చేస్తారు. సాధారణంగా సైన్ డై తర్వాత ఈ ప్రక్రియ జరుగుతుంది. ప్రొరోగేషన్ తర్వాతి సమావేశం ప్రారంభమయ్యే వరకు ఉండే కాలాన్ని ఇంటర్-సెషన్ పీరియడ్‌గా పరిగణిస్తారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత జాప్యం రాజకీయంగా చర్చకు దారితీసింది.

# కొత్త వైరస్ స్ట్రెయిన్ లేదు

**ఆందోళన వద్దన్న ఐసీఎంఆర్**

దేశంలో హెచ్1ఎన్1 కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతం భారత్‌లో వ్యాప్తిలో ఉన్న హెచ్1ఎన్1 వైరస్‌కు కొత్త స్ట్రెయిన్ ఏదీ గుర్తించలేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న వైరస్ రకాలు ఉత్తర అర్ధగోళానికి సిఫారసు చేసిన వ్యాక్సిన్ స్ట్రెయిన్‌లతో సరిపోలుతున్నాయని ఐసీఎంఆర్ వెల్లడించింది. హెచ్1ఎన్1తో వచ్చే జ్వరం, దగ్గు, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు సాధారణంగా కనిపిస్తాయని ఐసీఎంఆర్ తెలిపింది. సీజనల్ ఇన్‌ఫ్లుయెంజా, హెచ్1ఎన్1 ఎక్కువగా స్వయంగా తగ్గిపోయే వ్యాధేనని పేర్కొంది. సరైన విశ్రాంతి, అవసరమైన వైద్య సంరక్షణతో చాలామంది కోలుకుంటారని వివరించింది. అయితే చిన్నారులు, వృద్ధులు, ఇప్పటికే ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు సమస్యలకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించింది. లక్షణాలు కొనసాగినా, తీవ్రత పెరిగినా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించింది. దేశంలో ఈ ఏడాది వర్షాకాలంలో హెచ్1ఎన్1 కేసులు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కూడా తెలిపింది. పరిస్థితిని నిరంతర పర్యవేక్షణలో ఉంచామని స్పష్టం చేసింది.

**వ్యాక్సిన్‌పై స్పష్టత**

ఢిల్లీ, కర్ణాటక, ముంబై, చెన్నై, కేరళలోని కొన్ని ప్రాంతాల్లో ఇన్‌ఫ్లుయెంజా కేసులు పెరుగుతున్నాయి. ఢిల్లీలో ఈ ఏడాది ఇప్పటివరకు 1,777 హెచ్1ఎన్1 కేసులు నమోదయ్యాయని, కర్ణాటకలో 4,000కుపైగా కేసులు నమోదైనట్లు సమాచారం. 2025--26 సీజన్‌కు భారత్ సిఫారసు చేసిన త్రివాలెంట్ ఫ్లూ వ్యాక్సిన్‌లో హెచ్1ఎన్1, హెచ్3ఎన్2, బీ/విక్టోరియా వైరస్ భాగాలు ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో ఉన్న హెచ్1ఎన్1 వైరస్‌లు వ్యాక్సిన్ స్ట్రెయిన్‌లకు అనుగుణంగా ఉండటంతో ప్రస్తుత వ్యాక్సిన్లే సరిపోతాయని ఐసీఎంఆర్ స్పష్టం చేసింది. అధిక ప్రమాదం ఉన్నవారు ఏటా ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడాన్ని పరిగణించాలని, తీవ్రమైన లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్య సలహా పొందాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఆరోగ్యశ్రీ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు

## సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన హరీశ్ రావు



బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోగ్యశ్రీ అంశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత వైద్యం అందించే ఆరోగ్యశ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయకపోవడంతో వైద్య సేవలపై ప్రభావం పడుతోందన్నారు. ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి 18 నెలలుగా జీతాలు అందకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. నెలల తరబడి వేతనాలు లేకుండా సిబ్బంది, వారి కుటుంబాలు ఎలా జీవించాలని ప్రశ్నించారు. ప్రతి నెలా ఒకటో తేదీకే జీతాలు చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని నిలదీశారు.

### సిద్దిపేటలో రూ.24 కోట్ల బకాయిలు

సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రులకు 2023 నవంబర్ నుంచి ఆరోగ్యశ్రీ నిధులు విడుదల కాలేదని హరీశ్ రావు ఆరోపించారు. దాదాపు రూ.24 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ ఇదే పరిస్థితి ఉందన్నారు. నిధుల కొరతతో ఆసుపత్రుల నిర్వహణ, మందులు, వైద్య పరికరాలు, రోగుల సంరక్షణపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు కూడా భారీగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని చెప్పిన ప్రభుత్వం ఆచరణలో మాత్రం విఫలమైందని విమర్శించారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించిన ఆసుపత్రులకు పెండింగ్‌లో ఉన్న రూ.1,400 కోట్ల బకాయిలను, 18 నెలలుగా నిలిచిపోయిన సిబ్బంది జీతాలను వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# సీజన్డ్ పొలిటీషియన్.. సరికొత్త ఈక్వేషన్

**ఆమె ఒక అద్భుతం.. రాజకీయాల్లో కొత్త ప్రయోగం!.. టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల వ్యూహం**



రాజకీయాల్లో ప్రయోగాలు చేయడం కొత్త కాదు.. కానీ రాజకీయాన్ని ప్రయోగశాలగా మార్చి, కొత్త దారిని వెతకడం మాత్రం అందరి వల్లా కాదు! తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత ఇప్పుడు అలాంటి ప్రయత్నానికే తెరతీశారు. ఒకప్పుడు తండ్రి కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి దేశ రాజకీయాల వైపు అడుగులు వేస్తే.. ఇప్పుడు అదే 'టీఆర్ఎస్' అక్షరా లతో కవిత తన సొంత రాజకీయ వేదికను నిర్మించు కున్నారు. ఏప్రిల్‌లో తెలంగాణ రక్షణ సేనను ప్రకటిం చిన ఆమె.. కుటుంబ రాజకీయాల నీడ నుంచి బయట కొచ్చి స్వతంత్ర రాజకీయ గుర్తింపు కోసం అడుగులు వేస్తున్నారు. ఈసీ ఆమోదించిన పార్టీ పేరు కూడా 'తెలంగాణ రక్షణ సేన'.

### రాజకీయ ప్రయోగానికి గ్లోబల్ వ్యూహం

ఇదే కవిత రాజకీయ ప్రయోగం! తెలంగాణలో ఒక పార్టీని నడపడం ఒక ఎత్తయితే.. తెలంగాణను దాటి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణవారిని రాజకీయంగా ఒకే వేదికపైకి తీసుకురావాలన్న ఆలోచన మరో ఎత్తు. తాజాగా 14 దేశాలకు పార్టీ అధ్యక్షులను నియమిం చడం ద్వారా కవిత తన రాజకీయ సంస్థకు అంతర్జాతీయ నెట్‌వర్క్ నిర్మించే ప్రయత్నం చేశారు. ఆస్ట్రేలియా కు కిశోర్ కాశి, కెనడాకు వెంకటరమణ మెట్లపల్లి, యునైటెడ్ కింగ్‌డమ్‌కు సుమన్ రావు బల్మూరి, ఇటలీకి తానింకి కిశోర్ యాదవ్, మాల్టాకు పింటు ఘోష్, పోర్చుగల్‌కు ప్రకాశ్ పొన్నకంటి, జింబాబ్వేకు బెమ్మాది మహేందర్ రెడ్డి, ఫిన్లాండ్‌కు ఐరెడ్డి సందీప్ రెడ్డి, నార్వేకు ప్రసాద్ రావు బిక్కినేనిలను నియమించారు. గల్ఫ్ ప్రాంతంలోనూ సంస్థాగత నిర్మాణాన్ని విస్తరిస్తూ యూఏఈకి శేఖర్ గౌడ్ ఆరె, కువైట్‌కు మర్క ప్రమోద్ గౌడ్, ఖతర్‌కు శేఖర్ చిలువేరి, సౌదీ అరేబియాకు మొజ్జం అలీ ఇఫ్తెకార్, ఐర్లాండ్‌కు జయంత్ రెడ్డి మెట్టులకు బాధ్యతలు అప్పగించారు.

### వ్యూహంలో ప్రవాస తెలంగాణకు ప్రాధాన్యం

కవితలో కనిపిస్తున్న మరో ప్రత్యేకత వ్యూహం! రాజకీయ పార్టీ అంటే కేవలం సభలు.. సమావేశాలు.. జెండాలు.. నినాదాలు మాత్రమే కాదన్న సంకేతం ఇస్తు న్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రజలను సంస్థాగతంగా అనుసంధానించాలన్న ఆలోచనతో ముం దుకెళ్తున్నారు. ఒకప్పుడు తెలంగాణ జాగృతి ద్వారా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలతో ప్రవాస తెలంగాణవారిని కలిపిన అనుభవాన్ని ఇప్పుడు రాజకీయ సంస్థ నిర్మాణానికి ఉపయోగించుకుంటు న్నారన్నది రాజకీయ పరిశీలకుల అంచనా. గతంలో తెలంగాణ జాగృతి విదేశీ శాఖలకు కూడా కవిత అధ్యక్షులను నియమించారు. ఇప్పుడు అదే నెట్‌వర్క్‌ను కొత్త రాజకీయ శక్తిగా మలచే ప్రయత్నం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణ పిత కేసీఆర్ కూతురిగా వచ్చిన గుర్తింపు ఒకప్పుడు కవితకు బలం.. ఇప్పుడు అదే గుర్తింపు ఒక పరీక్ష! తండ్రి నిర్మించిన బీఆర్ఎస్ నుంచి దూరమై, తనదైన రాజకీయ పార్టీ పెట్టుకోవడం సాధారణ పరిణామం కాదు. పైగా తండ్రి పార్టీ పాత పేరైన టీఆర్ఎస్‌కు దగ్గరగా ఉండే పేరును ఎంచుకోవడం రాజకీయంగా పెద్ద చర్చకే దారితీసింది. బీఆర్ఎస్ అభ్యంతరాల నేపథ్యంలో ఈసీ ప్రక్రియ కూడా సాగింది. చివరకు 'తెలంగాణ రక్షణ సేన' పేరుకు ఆమోదం లభించింది. కాబట్టి కవిత కథను కేవలం కుటుంబ రాజకీయాల కోణంలో చూస్తే సగమే కనిపిస్తుంది. తండ్రి నీడ నుంచి బయటపడి తనదైన దారి వేసుకోవడం.. ప్రపంచ తెలంగాణను తన రాజకీయ ప్రయోగానికి వేదికగా మార్చడం.. కొత్త పార్టీకి కొత్త సిద్ధాంతం, కొత్త సంస్థాగత నిర్మాణం ఇవ్వడం ఇవే ఆమె ముందున్న అసలు సవాళ్లు. రాజకీయాల్లో గెలుపు ఓటములు తరువాతి విషయం.. కానీ కొత్త ఆలోచన చేయడానికి ధైర్యం చేయడమే ఒక అద్భుతం!

# బేగంపేట డీవీ మనోర్ హోటల్ చైర్మన్‌పై లైంగిక వేధింపుల కేసు

## ఉద్యోగినిపై వేధింపుల ఆరోపణలు

హైదరాబాద్ బేగంపేటలోని హోటల్ మనోహర్ చైర్మన్ దొంతంశెట్టి వెంకట మనోహర్ (76)పై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. హోటల్‌లో పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగిని ఆగస్టు 20న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. 2023 డిసెంబర్‌లో ఉద్యోగంలో చేరిన తర్వాత చైర్మన్ తన శరీరంపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసేవారని ఆమె ఆరోపించింది. జీతం పెంచాలని కోరిన సమయంలో లైంగిక ప్రయోజనాలు కోరినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఉద్యోగం వదిలి వెళ్లాలని భావించినా జీతం నిలిపివేస్తానని బెదిరించినట్లు తెలిపింది. ఈఎంఐలు సహా పలు ఆర్థిక బాధ్యతలు ఉన్న పరిస్థితిని చైర్మన్ తనకు అనుకూలంగా ఉపయోగించుకున్నారని మహిళ ఆరోపించింది. తనపై లైంగిక దాడికి ప్రయత్నించినట్లు, పని సమయంలో అశ్లీల వీడియోలు ప్రదర్శించేవారని ఫిర్యాదులో పేర్కొంది. మరోవైపు ఆగస్టు 19న హోటల్ హెచ్ఆర్ ఇన్‌చార్జ్ రామమూర్తి వి. పోలీసులకు ఫిర్యాదు చేశారు. చైర్మన్ కార్యాలయంలోని బ్యాగ్ నుంచి రూ.1 లక్ష నగదు చోరీ చేసినట్లు మహిళపై ఆరోపించారు. ఈ విషయమై ప్రశ్నించిన సమయంలో చైర్మన్ డీవీ మనోహర్, హెచ్ఆర్ ఉద్యోగి రామమూర్తి, ఐటీ ఉద్యోగి ప్రకాశ్ తన చేతిని బలవంతంగా పట్టుకుని ల్యాప్‌టాప్ తీసుకునేందుకు ప్రయత్నించారని మహిళ ప్రత్యారోపణ చేసింది.

### రెండు కేసులపై పోలీసుల దర్యాప్తు

మహిళ ఫిర్యాదు ఆధారంగా బేగంపేట పోలీసులు భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 74, 78, 79, 351(2), 352 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు హెచ్ఆర్ ఇన్‌చార్జ్ ఇచ్చిన ఫిర్యాదుపై మహిళపై బీఎన్ఎస్ సెక్షన్ 306 కింద ప్రత్యేక కేసు నమోదైంది. లైంగిక వేధింపుల ఆరోపణలు తప్పుడు, ఆధారాలు లేనివని రామమూర్తి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. చోరీ ఆరోపణలు, లైంగిక వేధింపుల ఆరోపణలపై రెండు కేసులు ప్రస్తుతం పోలీసుల దర్యాప్తులో ఉన్నాయి. ఆరోపణలు నిజమా కాదా అన్నది విచారణలో తేలాల్సి ఉంది.

# ఆటో కార్మిక సంఘాలతో చర్చలు సఫలం

## సమ్మెకు ముందే ప్రభుత్వం కీలక నిర్ణయం



తెలంగాణలో ఆటో, క్యాబ్ కార్మికుల సమ్మెకు ముందే ప్రభుత్వం చర్చల ద్వారా సమస్యను పరిష్కరించింది. ఆటో కార్మిక సంఘాల జేఏసీతో మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికుల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో ఆదివారం అర్ధరాత్రి నుంచి చేపట్టాలని నిర్ణయించిన నిరవధిక సమ్మెను విరమిస్తున్నట్లు సంఘాల నేతలు ప్రకటించారు. దీంతో హైదరాబా ద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆటోలు, క్యాబ్‌లు, స్కూల్ వ్యాన్లు, యాప్ ఆధారిత రవాణా సేవలు యథావిధిగా కొనసాగనున్నాయి. సమ్మె జరిగితే ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే కార్మిక సంఘాలతో చర్చలు ప్రారంభించడం కీలకంగా మారింది.

### ఆర్థిక సాయం, ఛార్జీల పెంపుపై ప్రధాన డిమాండ్లు

2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నదే కార్మిక సంఘాల ప్రధాన డిమాండ్‌గా ఉంది. ప్రతి డ్రైవర్‌కు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు గత మూడేళ్ల బకాయిలను చెల్లించాలని జేఏసీ కోరింది. పెరుగుతున్న ఇంధన ధరలు, నిత్యావసరాల వ్యయాలకు అనుగుణంగా ఆటో, క్యాబ్ మీటర్ ఛార్జీలను సవరించాలని డిమాండ్ చేసింది. డ్రైవర్లకు కనీస ఆదాయం కల్పించే విధానం తీసుకురావాలని, ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరింది. గతంలో అమలు చేసిన రూ.5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని తిరిగి తీసుకురావాలని కూడా పట్టుబట్టింది. ఓలా, ఉబర్, ర్యాపిడోకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక అగ్రిగేటర్ యాప్ ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. అనుమతులు లేకుండా నడుస్తున్న యాప్ ఆధారిత బైక్ ట్యాక్సీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి.



# తునిలో వరుణ యాగంలో జనసేన నేత

## వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రార్థనలు

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం కార్యక్రమంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మల పల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరుణ దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాగ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతులకు పంటలు పుష్కలంగా పండా లని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థిం చారు. ప్రకృతి అనుకూలించి ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామ లంగా మారాలని, రైతాంగానికి మేలు జరగాలని రమే ష్ ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రకృతి సహకారం అందించాలని యాగంలో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో దాడి చిన్న బుజ్జి, కాయల మణికంఠ, పాలెం బాబీ, అడ్డూరి పద్మారాజ్, దొడ్డి గొల్లయ్య, గోకేడ పండు తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై యాగ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అనసూయ అంతులేని వ్యథ

## ప్రశ్న వెనుక అసలు బాధ ఇదే..!

## మూడేళ్లుగా వెంటాడుతున్న ప్రశ్న



సినీ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ చేసిన తాజా వ్యాఖ్యల వెనుక అసలు ఉద్దేశం సంప్రదాయా లను తప్పుపట్టడం కాదని ఆమె మాటలను బట్టి స్పష్టమవుతోంది. మూడేళ్ల క్రితం తన తండ్రి చనిపోయిన తర్వాత తన తల్లిలో వచ్చిన మార్పు ఆమెను తీవ్రంగా కలచివేసింది. అందంగా బొట్టు పెట్టుకుని, గాజులు, గజ్జెలు ధరించే తన తల్లి.. భర్త మరణం తర్వాత అవన్నీ వదిలేయాల్సి రావడాన్ని చూసి అనసూయలో ఈ ప్రశ్న మొదలైంది. భర్త చనిపోవడంతో మహిళ తనకు ఇష్టమైన అలంకరణను ఎందుకు వదులుకోవాలన్నదే ఆమె అసలు సందేహం.

### పెళ్లికి ముందే నేర్పింది ఎవరు?

బొట్టు, కాటుక, గాజులు, మెట్టెలు, గోరింటాకు, నెయిల్ పాలిష్ వంటి వాటిని మహిళలకు పరిచయం చేసేది అమ్మలు, అమ్మమ్మలేనని అనసూయ గుర్తుచేశా రు. ఇవన్నీ పెళ్లికి ముందే మహిళల జీవితంలో భాగమ వుతున్నప్పుడు, భర్తతో మాత్రమే వాటికి సంబంధం ఎందుకు కల్పించాలన్నది ఆమె ప్రశ్న. భర్త మరణించిన తర్వాత వాటిని తీసేయాలనే నియమం ఎక్కడ రాసి ఉందో తనకు అర్థం కావడం లేదని అన్నారు. ఒకవేళ ఇది భర్తతో ముడిపడిన సంప్రదాయమైతే, అమ్మ లేదా అమ్మమ్మ మరణించినప్పుడు కూడా అదే నిబంధన ఎందుకు ఉండదని ప్రశ్నించారు.

### సంప్రదాయంపై యుద్ధం కాదు

అనసూయ వ్యాఖ్యల అసలు ఉద్దేశం ఎవరైనా పాటించే సంప్రదాయాన్ని అవమానించడం కాదు.. మహిళకు తన జీవితంపై నిర్ణయం తీసుకునే హక్కు ఉండాలన్నదే. బొట్టు పెట్టుకోవాలా, గాజులు ధరించా లా, అలంకరించుకోవాలా అనేది ప్రతి మహిళ వ్యక్తిగత నిర్ణయంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. తాను ఎవరికీ వ్యతిరేకంగా మాట్లాడటం లేదని కూడా చెప్పు కున్నారు. దీంతో అనసూయ చేసిన వ్యాఖ్యలు ఒక సంప్రదాయంపై విమర్శగా కాకుండా వితంతు మహిళల వ్యక్తిగత స్వేచ్ఛ, ఎంపిక హక్కుపై చర్చకు దారితీసిన ప్రశ్నగా మారాయి. ఆమె వీడియోపై నెటిజన్ల నుంచి అనుకూల, వ్యతిరేక స్పందనలు వస్తున్నాయి.

రాజ్య సంస్కరణ
TGBIL/26/A6717 RAJYA SAMSKARANA తెలుగు దినపత్రిక
4
సోమవారం 24 ఆగస్టు 2026

# సంగీత సాహిత్యాలతో అలరించిన 'సృజనోత్సవం'



విజయవాడ మహాత్మాగాంధీ రోడ్‌లోని ఠాగూర్ గ్రంథాలయ ఆడిటోరియంలో మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఆధ్వర్యంలో 'సృజనోత్సవం' ఘనంగా జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 130 మంది కవులు, కళాకారులు పాల్గొని రోజంతా సాహిత్య సాంస్కృతిక సందడి నెలకొల్పారు. తెలుగు భాష, పర్యావరణం, సంస్కృతి, సంప్రదాయాలపై కవులు కవితా పఠనం చేశారు. గాయకుల రాగాలాపనలు, చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. గిడుగు రామమూర్తి పంతులు మునిమనవడు గిడుగు వెంకట నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మల్లెతీగ-గిడుగు సేవా పురస్కారాలతో పాటు శతాధిక కవులను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. పైనేని తులసీనాధం నాయుడు, షేక్ కరీముల్లా, డా. తూములూరి రాజేంద్రప్రసాద్ సహా పలువురు సాహిత్య సాంస్కృతిక సేవాసారధులు పురస్కారాలు అందుకున్నారు. ప్రముఖ రచయితల 'అంతరంగ వీక్షణం', 'నిడదవోలు చరిత్ర', 'విశ్వకవి సమ్రాట్' పుస్తకాలను ఆవిష్కరించారు. సృజనోత్సవం వంటి కార్యక్రమాలు సాహిత్య, సాంస్కృతిక రంగాలకు కొత్త ఊపునిస్తాయని వక్తలు పేర్కొన్నారు.

# నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ వరం

## యువతకు ఉద్యోగావకాశాలన్న ఎమ్మెల్యే జ్యోతుల

కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిరుద్యోగులకు కీలక శుభవార్త తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 10,060 ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని ఆయన వెల్లడించారు. రావులమ్మ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. నాలుగు విడతల్లో ఉద్యోగ నియామక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో 1,523 పోస్టులు, సెప్టెంబర్ 15న గ్రూప్-1తో పాటు పోలీస్, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో 3,231 పోస్టులు భర్తీ చేయనున్నట్లు చెప్పారు. అక్టోబర్ 15న గ్రూప్-2, ఇరిగేషన్, ఎక్సైజ్, రవాణా శాఖల్లో 2,311 పోస్టులకు నోటిఫికేషన్లు రానున్నాయని పేర్కొన్నారు. అదే తేదీన డీఎస్సీ ద్వారా 2,995 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. గతంలో ఉద్యోగాల కోసం ఎదురుచూసిన యువతకు ఈ జాబ్ క్యాలెండర్ భరోసా కల్పిస్తుందని నెహ్రూ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గ యువత ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధమై అత్యధిక ఉద్యోగాలు సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.

# కాకినాడ నర్సింగ్ కాలేజీలో ఉద్రిక్తత

## విద్యార్థుల ఘర్షణపై సీఎం సీరియస్

**వివాదానికి కారణమేంటి?.. 31 మందికి ప్రత్యేక వసతి**

**శాంతి కోసం అధికారుల చర్చలు**



- 5లో...

కాకినాడలోని ఎస్కే కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో తెలుగు విద్యార్థులు, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్‌గా స్పందించారు. ఘర్షణకు కారణాలు తెలుసుకుని సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శనివారం హాస్టల్‌లో ఓ మణిపూర్ విద్యార్థికి చెందిన మొబైల్ ఫోన్ కనిపించకుండా పోవడంతో సరపవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుగు విద్యార్థులకు తెలియడంతో ఇరువర్గాల మధ్య వివాదం మొదలై ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో ఓ విద్యార్థినికి తలపై గాయాలు కాగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించారు.

# ఈడీ అదుపులో కారుమూరి



## లిక్కర్ స్కామ్‌లో మాజీ మంత్రి అరెస్ట్

**నాగేశ్వరరావు అరెస్ట్‌పై రాజకీయ దుమారం**

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రూ.195 కోట్ల మద్యం రవాణా కుంభకోణం కేసులో మాజీ పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును ఈడీ అరెస్ట్ చేసింది. హైదరాబాద్ కొండాపూర్‌లోని ఆయన నివాసం నుంచి ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని విచారించారు. మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు, భారీగా నగదు మళ్లింపు జరిగిందన్న ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోంది.

- 5లో...

## నా అరెస్టులో కొత్తేముంది

**కారుమూరి సంచలన వ్యాఖ్యలు**



- 3లో...

# కొత్త వైరస్ స్ట్రెయిన్ లేదు

## ఆందోళన వద్దన్న ఐసీఎంఆర్

దేశంలో హెచ్1ఎన్1 కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతం భారత్‌లో వ్యాప్తిలో ఉన్న హెచ్1ఎన్1 వైరస్‌కు కొత్త స్ట్రెయిన్ ఏదీ గుర్తించలేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. దేశంలో ప్రస్తుతం చలామణిలో ఉన్న ఇన్‌ఫ్లుయెంజా ఏ (హెచ్1ఎన్1) వైరస్‌లు A/Missouri/11/2025 (H1N1) pdm09 తరహా వైరస్‌కు చెందినవని తెలిపింది.



# రియల్ లైఫ్ బ్యాట్‌మ్యాన్

- 3లో...

## ఢిల్లీలో రాహుల్ పోస్టర్లు..

**రాజధానిలో పొలిటికల్ హైప్**

# లోక్‌సభ ప్రొరోగేషన్‌పై కాంగ్రెస్ ప్రశ్నలు

**అసాధారణ జాప్యం అంటూ అభ్యంతరం**

**డీలిమిటేషన్ బిల్లు కోసమేనని అనుమానం**

**పది రోజులైనా కాకపోవడంపై జైరాం రమేశ్ ఫైర్**



ఆగస్టు 13న వర్షాకాల సమావేశాలు సైన్ డైగా ముగిసినా.. పది రోజులు గడిచినా లోక్ సభ ప్రొరోగ్ కాకపోవడంపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. సాధారణంగా సభ సైన్ డై వాయిదా పడిన రెండు నుంచి నాలుగు రోజుల్లో ప్రొరోగేషన్ జరుగుతుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో అదే రోజున కూడా ఈ ప్రక్రియ పూర్తయిన ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. 2015లో 28 రోజులు, 2021లో 20 రోజుల పాటు ఆలస్యం జరిగిన సందర్భాలను ఆయన ప్రస్తావించారు. అయితే ప్రస్తుతం నెలకొన్న అసాధారణ జాప్యానికి కారణమేంటని ప్రశ్నించారు.

- 3లో...



# మార్పును స్వీకరించే ధైర్యమే విజయానికి అసలైన పునాది

## గీతమ్ స్నాతకోత్సవంలో పెమ్మసాని

- 5లో...

**సవాళ్లను స్వీకరించి నాయకత్వం వహించాలి**

గీతమ్ 17వ స్నాతకోత్సవం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్య క్రమంలో పాల్గొన్న సందర్భంగా డిగ్రీ అవకాశాల తలుపులు తెరిచినా, వాటిలో నిలబెట్టేది వ్యక్తిత్వం, విలువలేనని సందేశం ఇచ్చారు. యువత భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రపంచస్థాయి విద్యాసంస్థగా గీతమ్‌ను అభివృద్ధి చేస్తున్న ఎం. శ్రీభరత్, ఆయన బృందం కృషిని ప్రశంసించారు.



- 5లో...

# ఏపీలో ప్రభుత్వ బడులను ఏం చేస్తున్నారు?

**యుడైస్ లెక్కలతో కూటమిపై జగన్ ఆగ్రహం**

**ప్రభుత్వ బడుల్లో చేరికలు తగ్గాయన్న నివేదిక**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విద్యాశాఖకు చెందిన యుడైస్ ప్లస్ 2025-26 గణాంకాలను ప్రస్తావిస్తూ కూటమి ప్రభుత్వం చెబుతున్న విద్యార్థుల చేరికల వాదనను ప్రశ్నించారు. 2023-24లో ప్రభుత్వ పాఠశాలల్లో 40,50,116 మంది విద్యార్థులు ఉండగా.. 2025-26లో ఆ సంఖ్య 34,93,450కి పడిపోయిందని జగన్ పేర్కొన్నారు. అంటే 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని తెలిపారు. ఇదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 45 వేల నుంచి 44,222కి, ఎయిడెడ్ పాఠశాలలు 991 నుంచి 797కి తగ్గాయని వివరించారు.



- 5లో...

# మళ్లీ పుంజుకుంటాం?

**రాహుల్ క్రేజ్‌తో ఏపీలో కాంగ్రెస్ ఆశలు**

**ఛాత్రోం కీ గూంజ్ ద్వారా నేతల్లో ధీమా**

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం వస్తుందని మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత కిల్లి కృపారాణి ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ యువతను ఆకట్టుకునే వినూత్న కార్యక్రమాలతో ప్రజల్లో ఆదరణ పెంచుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. శ్రీకాకుళంలో పార్టీ సీనియర్ నేత కిల్లి రామ్మోహన్‌రావుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

# గ్యాస్ సిలిండర్‌కు బైబై

## పైప్ గ్యాస్‌పై కేంద్రం ఫోకస్!.. ఎల్పీజీకి ప్రత్యామ్నాయం



ఇంట్లో గ్యాస్ సిలిండర్ ఉంటే చాలు.. వంట మొదలుపెట్టే ముందు గ్యాస్ ఉందా? లీక్ అవుతుందా? సిలిండర్ ఎప్పుడు వస్తుందా? అనే టెన్షన్‌కు కొదవే ఉండదు. ఇప్పుడు ఈ కష్టాలన్నింటికీ 'బైబై' చెప్పే సమయం వచ్చిందంటోంది కేంద్రం. సిలిండర్‌ను మోసుకొచ్చే రోజులు పోయి.. పైపు నుంచే గ్యాస్ ఇంట్లోకి వచ్చే రోజులు రానున్నాయి. భద్రత, నిరంతర సరఫరా, సౌకర్యం పేరుతో ఎల్పీజీకి ప్రత్యామ్నాయంగా పీఎన్జీని ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించింది. అయితే సిలిండర్‌కు వీడ్కోలు చెప్పడం అంత ఈజీ కాదనే మాట కూడా వినిపిస్తోంది. పైపు గ్యాస్ వస్తే వంటగదిలో టెన్షన్ తగ్గుతుందా? లేక కొత్త పైపు సమస్యలు మొదలవుతాయా? అన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న. మొత్తానికి భద్రత పేరుతో వంటింట్లో మరో పెద్ద మార్పుకు తెరలేస్తోంది.

- 5లో...




- 7లో...

# ఎన్నిక ఏదైనా కాలు దువ్వడమే అసలు లెక్క!

## ప్రకాశం నేలపై ప్రభావం పార్టీలదా.. కుటుంబాలదా..?

ప్రకాశం నేల అంటేనే పౌరుషం, పోరాటం, పట్టుదల గుర్తుకొస్తాయి. తూర్పున సముద్రం, పడమరన నల్లమల కొండలు, మధ్యలో మెట్ట ప్రాంతాలు, పల్లెలు, పొలాలతో విస్తరించిన ఈ నేల రాజకీయ చైతన్యానికి ప్రత్యేకమైన చరిత్ర ఉంది. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పోరాట స్ఫూర్తి ఈ ప్రాంతానికి బలమైన రాజకీయ పునాదిని ఇచ్చింది. అదే స్ఫూర్తి తర్వాతి తరాల రాజకీయాల్లోనూ కనిపించింది. ఒంగోలు గిత్తకు ఉన్న బలం, దూకుడు, వెనక్కి తగ్గని స్వభావం ప్రకాశం రాజకీయాలకు ప్రతీకగా మారింది. ఇక్కడ పార్టీ జెండా ఒక్కటే గెలుపును నిర్ణయించదు. నాయకుడి వ్యక్తిగత బలం, కుటుంబ ప్రభావం, కేడర్ నిర్మాణం, సామాజిక సమీకరణాలు, ప్రజలతో అనుబంధం కలిసి రాజకీయ ఫలితాలను మలుస్తాయి. అందుకే ఎన్నిక ఏదైనా ప్రకాశం నేలపై రాజకీయ గిత్తలు కొమ్ములు దువ్వుతూనే ఉంటాయి. ఎవరి పౌరుషం ఎంత? ఎవరి పగ్గం ఎంత బలంగా ఉంది? అన్నది చివరకు ఓటరే తేలుస్తాడు.





## మార్పును స్వీకరించే ధైర్యమే విజయానికి అసలైన పునాది

### గీతమ్ స్నాతకోత్సవంలో పెమ్మసాని

గీతమ్ 17వ స్నాతకోత్సవం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా డిగ్రీ అవకాశాల తలుపులు తెరిచినా, వాటిలో నిలబెట్టేది వ్యక్తిత్వం, విలువలేనని సందేశం ఇచ్చారు. యువత భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రపంచస్థాయి విద్యాసంస్థగా గీతమ్‌ను అభివృద్ధి చేస్తున్న ఎం. శ్రీభరత్, ఆయన బృందం కృషిని ప్రశంసించారు. పట్టభద్రులు విద్యను పూర్తిచేసుకుని కొత్త జీవిత ప్రయాణంలోకి అడుగుపెడుతున్న వేళ.. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. కలలను కేవలం కలలుగా ఉంచ కుండా వాటిని స్పష్టమైన లక్ష్యాలుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. లక్ష్యం ఎంత స్పష్టంగా ఉంటే విజయానికి వెళ్లే మార్గం అంత సులభంగా కనిపిస్తుందని తెలిపారు.

**సవాళ్లను స్వీకరించి నాయకత్వం వహించాలి**

సౌకర్యాల పరిధిలోనే ఉండకుండా కొత్త సవాళ్లను స్వీకరించాలని పట్టభద్రులకు సూచించారు. రేవులో ఓడ సురక్షితంగా ఉంటుంది.. కానీ సముద్రంలో ప్రయాణించడానికే అది నిర్మితమవుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎంచుకున్న రంగంలో లోతైన పరిజ్ఞానం సంపాదించి, నైపుణ్యంతో సమాజానికి ఉపయోగపడే విలువను సృష్టించాలని సూచించారు. విజయం కేవలం మార్కులు, జీపీఏతో నిర్ణయించబడదని.. పట్టుదల, నిజాయితీ, కష్టపడే తత్వం, మార్పును స్వీకరించే ధైర్యమే అసలైన విజయానికి పునాది అని చెప్పారు.



# కాకినాడ నర్సింగ్ కాలేజీలో ఉద్రిక్తత

## విద్యార్థుల ఘర్షణపై సీఎం సీరియస్



**కా**కినాడలోని ఎస్‌కే కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో తెలుగు విద్యార్థులు, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్‌గా స్పందించారు. ఘర్షణకు కారణాలు తెలుసుకుని సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శనివారం హాస్టల్‌లో ఓ మణిపూర్ విద్యార్థికి చెందిన మొబైల్ ఫోన్ కనిపించకుండా పోవడంతో సరపవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుగు విద్యార్థులకు తెలియడంతో ఇరువర్గాల మధ్య వివాదం మొదలై ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో ఓ విద్యార్థినికి తలపై గాయాలు కాగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించారు.

**వివాదానికి కారణమేంటి?**

ఎస్‌కే కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో మొబైల్ ఫోన్ వివాదం విద్యార్థినుల మధ్య ఘర్షణకు దారితీసింది. మణిపూర్‌కు చెందిన ఓ విద్యార్థిని తన ఫోన్ కనిపించడం లేదంటూ సర్పవరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. తర్వాత ఫోన్ లభించినా అప్పటికే ఇరువర్గాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత తగ్గలేదు. దీంతో ఏపీకి చెందిన విద్యార్థినులు, మణిపూర్ విద్యార్థినుల మధ్య వాగ్వాదం ముదిరి పరస్పరం ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో పలువురు విద్యార్థినులకు గాయాలు కాగా, ఒకరికి తలపై గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

**31 మందికి ప్రత్యేక వసతి**

ఘర్షణ నేపథ్యంలో క్యాంపస్‌లో ఉద్రిక్తత పెరగకుండా కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎస్పీ జి. బిందు మాధవ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. మణిపూర్, నాగాలాండ్‌కు చెందిన 31 మంది విద్యార్థులకు ప్రత్యేక వసతి కల్పించి భద్రత కల్పించారు. విద్యార్థులతో అధికారులు మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం క్యాంపస్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. అధికారుల స్పందనపై ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఇదే సమయంలో క్యాంపస్‌లో తమ భద్రతపై ఆందోళన ఉందని కొందరు మణిపూర్ విద్యార్థులు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యుమ్నం ఖేమ్‌చంద్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

**శాంతి కోసం అధికారుల చర్చలు**

మణిపూర్ ప్రభుత్వం ఈ ఘటనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో చంద్రబాబు నాయు డు వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. విద్యార్థుల మధ్య వివాదం మరింత ముదరకుండా శాంతియుతంగా పరిష్కరించాలని స్పష్టమైన ఆదే శాలు ఇచ్చారు. రెండు వర్గాలతో చర్చలు జరిపిన అధికారులు సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించినట్లు తెలిపారు. విద్యార్థు ల్లో భద్రతపై నమ్మకం కల్పించేందుకు ఆదివారం మరోసారి సమావేశం నిర్వహించనున్నారు. క్యాంపస్‌లో శాంతి, సామరస్యం కొనసాగించడమే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

## మళ్లీ పుంజుకుంటాం?

**రాహుల్ క్రేజ్‌తో ఏపీలో కాంగ్రెస్ ఆశలు**

**ఛాత్రోం కీ గూంజ్ ద్వారా నేతల్లో ధీమా**



ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం వస్తుందని మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత కిల్లి కృపారాణి ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ యువతను ఆకట్టుకునే వినూత్న కార్యక్రమాలతో ప్రజల్లో ఆదరణ పెంచుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. శ్రీకాకుళంలో పార్టీ సీనియర్ నేత కిల్లి రామ్మోహన్‌రావుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా 'ఛాత్రోం కీ గూంజ్' కార్యక్రమానికి యువత నుంచి వచ్చిన భారీ స్పందన రాహుల్‌కు పెరుగుతున్న ఆదరణకు నిదర్శనమని అన్నారు.

**స్థానిక ఎన్నికల్లో గెలుపుపై కాంగ్రెస్ ధీమా**

రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గణనీయమైన విజయాలు సాధిస్తుందని కృపారాణి ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉన్నా గత రెండేళ్లలో ప్రజల మనసులు గెలుచుకోవడంలో విఫలమయ్యాయని ఆమె విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాల వైఫల్యం కాంగ్రెస్‌కు అనుకూలంగా మారుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. యువతలో నిరుద్యోగం, పరీక్షల్లో అవకతవకలు వంటి అంశాలపై అసంతృప్తి పెరుగుతోందని చెప్పారు.

**ఏపీ నగరాల్లో**

**రాహుల్ పర్యటనలపై ఆశలు**

ల'ఛాత్రోం కీ గూంజ్' కార్యక్రమం దేశవ్యాప్తంగా చర్చకు రావడం, యువత నుంచి మంచి స్పందన లభించడం కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని కృపారాణి అన్నారు. రాహుల్ గాంధీ ఏపీలోని ప్రధాన నగరాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె కోరారు. విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను రాహుల్ నేరుగా ప్రస్తావిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మళ్లీ బలం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత సమస్యలపై దృష్టి పెడుతూ రాహుల్ రాజకీయ కార్యక్రమాలను విస్తరిస్తే ఏపీలో కాంగ్రెస్ పునరాగమనానికి అది ఉపయోగపడుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు.

## ఈడీ అదుపులో కారుమూరి

**లిక్కర్ స్కామ్‌లో మాజీ మంత్రి అరెస్ట్**

**నాగేశ్వరరావు అరెస్ట్‌పై రాజకీయ దుమారం**



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రూ.195 కోట్ల మద్యం రవాణా కుంభకోణం కేసులో మాజీ పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును ఈడీ అరెస్ట్ చేసింది. హైదరాబాద్ కొండాపూర్‌లోని ఆయన నివాసం నుంచి ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని విచారించారు. మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు, భారీగా నగదు మళ్లింపు జరిగిందన్న ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో కారుమూరి నాలుగో నిందితుడిగా ఉన్నారు. గతంలో ఆయన కుమారుడు సునీల్ కుమార్, ఏపీ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, మాజీ ఐటీ సలహాదారు కాసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని కూడా ఈడీ అరెస్ట్ చేసింది.

**రవాణా చెల్లింపులపై ఆరోపణలు**

ఈడీ దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. మద్యం రవాణాకు కిలోమీటరుకు రూ.35 చెల్లించగా, అప్పటి మార్కెట్ రేటు సుమారు రూ.13 మాత్రమే ఉందని ఆరోపించింది. టెండర్ల కేటాయింపులోనూ భారీ అక్రమాలు జరిగినట్లు దర్యాప్తు సంస్థ అనుమానిస్తోంది. విచారణ అనంతరం కారుమూరిని సోమవారం కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉన్నట్లు సమాచారం. కేసులో మనీలాండరింగ్ కోణంలోనూ ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఆరోపణలకు సంబంధించి తుది నిర్ణయం దర్యాప్తు, న్యాయ ప్రక్రియలోనే తేలాల్సి ఉంటుంది.

**వైఎస్సార్‌సీపీ నేతల తీవ్ర నిరసన**

కారుమూరి అరెస్ట్‌పై మాజీ మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, అనిల్‌కుమార్ యాదవ్, విడదల రజిని తీవ్రంగా స్పందించారు. ఇది రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని, బీసీ నేతలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. మద్యం కొనుగోళ్లు, విక్రయాల్లో తమ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. 2014--19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో మద్యం వ్యవహారాల్లోనూ అక్రమాలు జరిగాయని వారు ఆరోపించారు. కారుమూరి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శిస్తూ అరెస్టులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ కక్ష సాధింపు కొనసాగితే ప్రజలు కూటమి ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.



## గ్యాస్ సిలిండర్‌కు బైబై



**పైప్ గ్యాస్‌పై కేంద్రం ఫోకస్!.. ఎల్పీజీకి ప్రత్యామ్నాయం**

**వం**టగ్యాస్ వినియోగంలో కీలక మార్పు దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఎల్పీజీ నుంచి పైపుల ద్వారా వచ్చే సహజవాయువు, పైప్డ్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్జీ) వైపు ఇళ్లను మళ్లించేందుకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు పెట్రోలియం మంత్రిత్వ శాఖ సూచనలు చేసింది. పీఎన్జీ ను సురక్షితమైన, పరిశుభ్రమైన, సమర్థవంతమైన వంట ఇంధనంగా కేంద్రం పేర్కొంది. ఈ మార్పుతో ఎల్పీజీ సిలిండర్ల రవాణా, నిల్వపై భారం తగ్గడంతో పాటు వినియోగదారులకు సౌకర్యం పెరుగుతుందని తెలిపింది. ముఖ్యంగా పశ్చిమాసియా సంక్షోభ సమయంలో ఎల్పీజీ సరఫరా వ్యవస్థకు ఎదురైన అంతరాయాల నేపథ్యంలో పీఎన్జీ విస్తరణకు ప్రాధాన్యం పెరిగింది.

**ప్రతి జిల్లాలో నోడల్ అధికారి**

ఆగస్టు 21న రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు పంపిన లేఖలో పెట్రోలియం కార్యదర్శి నీరజ్ మిట్టల్ ప్రతి జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని కోరారు. జిల్లా స్థాయిలో నియమించే అధికారి హోదా జిల్లా సరఫరా అధికారి స్థాయి కంటే తక్కువగా ఉండకూడదని సూచించారు. ఈ అధికారి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు, చమురు మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం చేస్తారు. ఇళ్లకు పీఎన్జీ కనెక్షన్లు అందించే ప్రక్రియలో హౌసింగ్ సొసైటీలు, ఆర్‌డబ్ల్యూఏల నుంచి అవసరమైన అనుమతులు, వినియోగదారుల సమస్యలు, ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల నుంచి పీఎన్జీ సంస్థలకు మార్పు వంటి అంశాలను పరిష్కరించడంలో జిల్లా యంత్రాంగం సహకరించనుంది.

**ఎల్పీజీ, పీఎన్జీ రెండూ ఉండవు**

పీఎన్జీ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఒకే ఇంటికి ఎల్పీజీ, పీఎన్జీ రెండు కనెక్షన్లు కొనసాగించకుండా కొత్త నిబంధనలు అమల్లోకి తెచ్చింది కేంద్రం. నోటీసు ఇచ్చిన తర్వాత కూడా పీఎన్జీకు మారేందుకు దరఖాస్తు చేయని కుటుంబాల ఎల్పీజీ సరఫరాను నిలిపివేసే అవకాశం ఉంది. ప్రతి భౌగోళిక ప్రాంతంలో పీఎన్జీ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని సిటీ గ్యాస్ సంస్థలు, ప్రభుత్వ రంగ చమురు కంపెనీలను ఆదేశించారు. ఈ కమిటీలు అర్హమైన ఇళ్లను గుర్తించడం, అవగాహన శిబిరాలు నిర్వహించడం, నోటీసులు ఇవ్వడం వంటి చర్యలు చేపడతాయి. పశ్చిమాసియా సంక్షోభ సమయంలో దేశీయ పీఎన్జీ సరఫరా ఎల్పీజీతో పోలిస్తే మరింత స్థిరంగా కొనసాగడం కూడా ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దిగుమతి ఆధారిత ఎల్పీజీపై ఆధారాన్ని తగ్గించి, దేశ ఇంధన భద్రతను పెంచడమే కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఏపీలో ప్రభుత్వ బడులను ఏం చేస్తున్నారు?



**యుడైస్ లెక్కలతో కూటమిపై జగన్ ఆగ్రహం**

**ప్రభుత్వ బడుల్లో చేరికలు తగ్గాయన్న నివేదిక**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విద్యాశాఖకు చెందిన యుడైస్ ప్లస్ 2025-26 గణాంకాలను ప్రస్తావిస్తూ కూటమి ప్రభుత్వం చెబుతున్న విద్యార్థుల చేరికల వాదనను ప్రశ్నించారు. 2023-24లో ప్రభుత్వ పాఠశాలల్లో 40,50,116 మంది విద్యార్థులు ఉండగా.. 2025-26లో ఆ సంఖ్య 34,93,450కి పడిపోయిందని జగన్ పేర్కొన్నారు. అంటే 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని తెలిపారు. ఇదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 45 వేల నుంచి 44,222కి, ఎయిడెడ్ పాఠశాలలు 991 నుంచి 797కి తగ్గాయని వివరించారు.

**ప్రైవేట్ విద్య వైపు పెరిగిన విద్యార్థులు**

ప్రభుత్వం మాత్రం ప్రైవేట్ పాఠశాలల నుంచి 1.10 లక్షల మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ బడులకు మారారని చెబుతోందని జగన్ గుర్తుచేశారు. అది నిజమైతే ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెరగాలి కదా? అని ఆయన ప్రశ్నించారు. అదే కాలంలో ప్రైవేట్ యాజమాన్యంలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45,53,380 నుంచి 48,40,296కి పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గడం, ప్రైవేట్ పాఠశాలల్లో పెరగడం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ఆందోళన కలిగించే పరిణామమని పేర్కొన్నారు. నారాయణ, శ్రీచైతన్య, భాష్యం, విజ్ఞాన్, గీతమ్ వంటి సంస్థల ఆధిపత్యం ఉన్న ప్రైవేట్ విద్యారంగానికి కూటమి ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తోందని జగన్ ఆరోపించారు.

**నాడు-నేడు గుర్తుచేసిన జగన్**

తమ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో 2019-24 మధ్య ప్రభుత్వ విద్యా రంగంలో అనేక సంస్కరణలు చేపట్టామని జగన్ తెలిపారు. మన బడి-నాడు నేడు ద్వారా 56,703 ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు, జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచామని చెప్పారు. విద్యార్థులకు ట్యాబ్‌లు, బైలింగ్వల్ పాఠ్యపుస్తకాలు, డిజిటల్ తరగతులు, ఐఎఫ్‌పీలు, స్మార్ట్ టీవీలు అందించామని వివరించారు. మూడో తరగతి నుంచే టోఫెల్ ఆధారిత ఇంగ్లిష్ బోధనకు చర్యలు తీసుకున్నామని, అంతర్జాతీయ స్థాయి విద్య కోసం ఐబీ విధానంపై పనిచేశామని గుర్తుచేశారు. ప్రతి వర్గానికీ నాణ్యమైన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని జగన్ పేర్కొన్నారు.

## నా అరెస్టులో కొత్తేముంది

**కారుమూరి సంచలన వ్యాఖ్యలు**



మద్యం అక్రమ రవాణా కేసులో ఈడీ అరెస్టు చేసిన మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తన అరెస్టుపై తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి ఈడీ అధికారులు తీసుకెళ్తున్న సమయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. "నా అరెస్టులో కొత్తేముంది? అక్రమ అరెస్టులు రాష్ట్రమంతా జరుగుతున్నాయి" అని వ్యాఖ్యానించారు. ఇప్పటికే తన కుమారుడిని కూడా అరెస్టు చేశారని, ఇప్పుడు తనను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే తమ కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. "కల్పితాలు ఏంటి.. వాస్తవాలు ఏంటి అనేది కోర్టులో తెలుస్తుంది" అని కారుమూరి స్పష్టం చేశారు. ఈ కేసులో తనపై వచ్చిన ఆరోపణలను న్యాయపరంగా ఎదుర్కొంటానని సంకేతమిచ్చారు. కారుమూరి అరెస్టుపై వైఎస్సార్‌సీపీ నేతలు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షతోనే తప్పుడు కేసులో ఇరికించిందని ఆరోపించారు. బీసీ నాయకుడైన కారుమూరిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. మరోవైపు మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది.

## నేడు రియాన్ష్ ఇంటికి సాయిరెడ్డి

### బాధిత బాలుడి కుటుంబానికి అండ



**ప**ది ఏళ్ల రియాన్ష్ రెడ్డికి అండగా నిలిచేందుకు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆగస్టు 24న రాజమండ్రి వెళ్లనున్నారు. తల్లి సౌజన్య, తండ్రి జగదీశ్‌రెడ్డి, నానమ్మ, తాతను కోల్పోయిన రియాన్ష్‌ను పరామర్శించి ధైర్యం చెప్పేందుకు బాలుడు ప్రస్తుతం ఉంటున్న ఇంటికి వెళ్తున్నట్లు ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కుటుంబ విషాదంతో చిన్న వయసులోనే ఒంటరిగా మిగిలిన బాలుడికి సంఘీభావం తెలిపి, అతడి పరిస్థితిని తెలుసుకోవడమే తన పర్యటన ఉద్దేశమని సాయిరెడ్డి తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేసి జిమ్ ట్రైనర్ సాదిక్ ఖాన్‌ను అరెస్టు చేసిన నేపథ్యంలో సాయిరెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**రాజకీయాలకు గుడ్‌బై.. మళ్లీ ఎంట్రీ**

గతేడాది రాజకీయాలకు గుడ్‌బై చెబుతున్నట్లు ప్రకటించిన విజయసాయిరెడ్డి ఇప్పుడు మళ్లీ రాజకీయ రంగంలోకి అడుగుపెడుతున్నారు. త్వరలో కొత్త రాజకీయ పార్టీ ప్రకటించేందుకు సిద్ధమవుతున్న ఆయన, పార్టీ ప్రకటనకు ముందే ప్రజల్లో చర్చకు దారితీసే అంశాలను ఎంచుకుంటున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల గోదావరిలో దూకి మృతి చెందిన పంచాయతీరాజ్ శాఖ ఏఈ నూకరాజు కుటుంబాన్ని పరామర్శించేందుకు కూడా ఆయన సిద్ధమయ్యారు. తాజాగా రియాన్ష్ కుటుంబాన్ని కలవనున్నట్లు ప్రకటించడం ద్వారా బాధిత కుటుంబాల పక్షాన నిలిచే రాజకీయ సందేశాన్ని ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారన్న చర్చ మొదలైంది. కొత్త పార్టీ ప్రకటించనున్న సమయంలో వరుసగా సామాజిక అంశాలపై స్పందించడం ఆయన రాజకీయ పునరాగమనానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చే అవకాశం ఉంది. రియాన్ష్ కుటుంబ ఘటనను విజయసాయిరెడ్డి 'లవ్ జీహాద్' అంశంతో ముడిపెట్టి విమర్శలు చేయడం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. మత మార్పిడికి ఒత్తిడి చేశారనే ఆరోపణలపై సాదిక్ ఖాన్‌పై కేసు నమోదై అరెస్టు జరిగిన నేపథ్యంలో ఆయన ఈ అంశాన్ని రాజకీయ చర్చలోకి తీసుకొస్తున్నారు. రియాన్ష్ ఇంటికి వెళ్లడం ద్వారా బాధిత కుటుంబానికి సంఘీభావం తెలపడమే కాకుండా, తన కొత్త పార్టీ రాజకీయ దిశపై సంకేతాలు ఇస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా బీజేపీ రాజకీయ అజెండాలో ప్రాధాన్యం ఉన్న 'లవ్ జీహాద్' అంశం, వైసీపీకి సాంప్రదాయంగా అనుకూలంగా భావించే రెడ్డి సామాజిక వర్గం వంటి రెండు రాజకీయ కోణాలపై ఆయన దృష్టి పెట్టే అవకాశం ఉందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే ఇవి ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో జరుగుతున్న విశ్లేషణలే తప్ప, సాయిరెడ్డి అధికారికంగా ప్రకటించిన పార్టీ వ్యూహంగా నిర్ధారించలేం.





• విద్యకు స్వాతంత్ర్యం వచ్చిందా? ప్రభుత్వ బడి ఎప్పుడు వెలుగుతుంది?

• రాజకీయ స్వాతంత్ర్యం వచ్చింది.. విద్యా స్వాతంత్ర్యం ఎక్కడ?

# దేవాలయాలు వెలుగుతున్నాయి.. విద్యాలయాలు ఎందుకు చీకట్లో?

**దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచిపోయాయి. ఆర్థికంగా భారత్ ఎన్నో రంగాల్లో ముందుకు దూసుకెళ్తోంది. సాంకేతిక రంగంలో ప్రపంచ దేశాలతో పోటీ పడుతోంది. అంతరిక్ష పరిశోధన నుంచి డిజిటల్ టెక్నాలజీ వరకు భారత సామర్థ్యాన్ని ప్రపంచం గుర్తిస్తోంది. కానీ పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే విషయంలో మనం నిజంగా స్వతంత్రులమయ్యామా? అనే ప్రశ్న మాత్రం ఇంకా సమాధానం కోసం ఎదురుచూస్తోంది. మంచి చదువు కావాలంటే కార్పొరేట్ స్కూల్ వైపు చూడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? భారీ ఫీజులు చెల్లించలేని తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ప్రభుత్వ పాఠశాలలో చదివితే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందనే నమ్మకం ఎందుకు తగ్గింది? ఇవన్నీ ఒక్క కుటుంబానికి సంబంధించిన సమస్యలు కావు. ఇవి దేశ విద్యా వ్యవస్థను ప్రశ్నిస్తున్న అంశాలు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఉండకూడదన్నది ఈ చర్చ ఉద్దేశం కాదు. కార్పొరేట్ విద్యను వ్యతిరేకించాలన్నది కూడా కాదు. ప్రభుత్వ విద్య బలహీనపడే స్థాయిలో ప్రైవేట్ విద్య ఆధిపత్యం పెరగకూడదన్నదే అసలు ప్రశ్న. ప్రభుత్వ పాఠశాల ఒక కుటుంబానికి చివరి ఎంపిక కాకుండా మొదటి ఎంపికగా మారాలి. ప్రభుత్వ బడిలో చదివితే పిల్లల భవిష్యత్తు బాగుంటుందనే నమ్మకం తల్లిదండ్రుల్లో కలగాలి. ప్రభుత్వ కళాశాలల్లో చదివినా మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని విద్యార్థులు విశ్వసించాలి. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ప్రపంచస్థాయి పరిశోధన జరుగుతుందని దేశం గర్వపడాలి. ఈ మార్పు రాకపోతే రాజకీయ స్వాతంత్ర్యం ఉన్నా విద్యా స్వాతంత్ర్యం అసంపూర్ణంగానే మిగిలిపోతుంది.**

### • కార్పొరేట్ ఫీజుల భారంతో కుటుంబాలు కుదేలు

విద్య ఇప్పుడు అనేక కుటుంబాలకు పెద్ద ఆర్థిక భారంగా మారింది. పిల్లలను మంచి పాఠశాలలో చేర్పించాలంటే ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, రవాణా, ఇతర ఖర్చులు కలిపి నెలవారీ ఆదాయంలో భారీ భాగం ఖర్చవుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు ఈ భారాన్ని ఎక్కువగా మోస్తున్నాయి. పిల్లల చదువు కోసం అప్పులు చేయడం, పొదుపులు ఖర్చు చేయడం, అవసరాలను వాయిదా వేయడం సాధారణ పరిస్థితిగా మారకూడదు. విద్య అనేది కుటుంబ ఆర్థిక స్థోమతను బట్టి మారే అవకాశం కాదు. ప్రతి చిన్నారికి సమానంగా దక్కాల్సిన హక్కు. ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్య అందించగలిగితే ఈ భారంలో గణనీయమైన మార్పు వస్తుంది. పేద కుటుంబం తన పిల్లలను చదివించడానికి భయపడాల్సిన అవసరం ఉండదు. రైతు కుటుంబం, కార్మిక కుటుంబం, చిరు ఉద్యోగి కుటుంబం తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వగలుగుతాయి. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను వదిలి ప్రైవేట్ పాఠశాలల వైపు వెళ్లడానికి ప్రధాన కారణాల్లో నాణ్యతపై ఉన్న అనుమానం ఒకటి. ఈ భావన మారాలంటే పాఠశాల భవనం ఒక్కటే సరిపోదు. మంచి ఉపాధ్యాయులు, పరిశుభ్రమైన తరగతి గదులు, తాగునీరు, ప్రత్యేక టాయిలెట్లు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, కంప్యూటర్లు, డిజిటల్ బోధన, క్రీడా వసతులు తప్పనిసరిగా ఉండాలి. పిల్లలకు పుస్తక జ్ఞానంతో పాటు శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, భాషా నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం పెరగాలి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కార్పొరేట్ పాఠశాల విద్యార్థితో పోటీ పడలేడనే భావన పూర్తిగా తొలగాలి. పాఠశాల పేరు చూసి కాదు.. విద్యార్థి సామర్థ్యాన్ని చూసి అవకాశాలు లభించే పరిస్థితి రావాలి. ప్రభుత్వ విద్య బలపడితే కుటుంబాల ఆర్థిక భారం తగ్గుతుంది. విద్యలో సమానత్వం పెరుగుతుంది. సామాజిక అసమానతలు తగ్గుతాయి. ఇదే నిజమైన విద్యా సంస్కరణకు బలమైన పునాది.

### • దేవాలయం వెలుగులో.. విద్యాలయం చీకటిలో ఎందుకు?

ఈ ప్రశ్న కేవలం దేవాలయాల గురించి కాదు. ఇది సమాజ ప్రాధాన్యతల గురించి. ఒక ప్రాంతంలో దేవాలయానికి భక్తులు భారీగా విరాళాలు ఇస్తుంటే, అదే ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు కనీస సౌకర్యాలు లేకపోతే మనం ఒక్కసారి ఆలోచించాల్సిందే. దేవాలయానికి భక్తి ఉండటం తప్పు కాదు. విద్యాలయానికి బాధ్యత ఉండాలి అన్నదే అసలు సందేశం. ఒక దేవాలయ నిర్మాణానికి లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చు చేయగల సమాజం.. అదే ప్రాంతంలోని పాఠశాలకు మంచి టాయిలెట్, తాగునీటి వసతి, బెంచీలు, పుస్తకాలు కల్పించడానికి ఎందుకు వెనుకాడాలి? ఈ వ్యత్యాసం మన సామాజిక ప్రాధాన్యతలను ప్రశ్నిస్తోంది. సరస్వతి దేవిని చదువుల తల్లిగా పూజించే సమాజం.. ఆమె పేరుతో అనుబంధమైన జ్ఞానానికి కూడా అదే గౌరవం ఇవ్వాలి. దేవాలయంలో వెలిగే దీపం భక్తికి ప్రతీక అయితే.. పాఠశాలలో వెలిగే జ్ఞానదీపం భవిష్యత్తుకు ప్రతీక. అందుకే దేవాలయం పక్కన ఉన్న విద్యాలయం కూడా అందంగా ఉండాలి. దేవాలయానికి వచ్చే భక్తులు గర్వపడేలా ఆధ్యాత్మిక వాతావరణం ఉంటే.. పాఠశాలకు వచ్చే పిల్లలు గర్వపడేలా విద్యా వాతావరణం ఉండాలి. చారిత్రకంగా భారత సమాజంలో దేవాలయాలు కేవలం పూజా స్థలాలుగా మాత్రమే కాకుండా సామాజిక, సాంస్కృతిక కేంద్రాలుగా పనిచేశాయనే వాదనలు ఉన్నాయి. జ్ఞాన చర్చలు, కళలు, సంస్కృతి, సమాజ సేవకు అవి వేదికలుగా నిలిచిన సందర్భాలు ఉన్నాయి. కాలంతో వ్యవస్థలు మారాయి. ప్రస్తుతం విద్య ప్రత్యేక సంస్థల బాధ్యతగా మారింది. అయినా సమాజంలో ఉన్న సంపద, సేవాభావం, దాతృత్వం విద్యా రంగానికి కూడా చేరాలి. దేవాలయాలకు విరాళాలు ఇచ్చే వారు సమీప ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కూడా కొంత భాగం కేటాయిస్తే ఒక గ్రామం మొత్తం మారిపోవచ్చు. ఇది దేవాలయాలను తగ్గించడం కాదు. విద్యాలయాలను కూడా అదే స్థాయిలో గౌరవించడం. ఆధ్యాత్మిక అభివృద్ధితో పాటు సామాజిక అభివృద్ధి కూడా సాగాలని గుర్తు చేయడం.

### • సరస్వతి వైభవం బడిలో కనిపించాలి

భారత్ విశ్వగురువుగా ఎదగాలన్న లక్ష్యం తరచూ వినిపిస్తుంది. ప్రపంచానికి జ్ఞానం అందించిన గొప్ప సంప్రదాయం మన దేశానికి ఉంది. కానీ గత వైభవాన్ని చెప్పుకోవడం మాత్రమే విశ్వగురుత్వానికి సరిపోదు. ప్రస్తుత తరానికి నాణ్యమైన విద్య అందించగలిగినప్పుడే ఆ గౌరవానికి అర్థం ఉంటుంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, అమరావతి, బెంగళూరు వంటి నగరాల్లో ఆధునిక వసతులతో కార్పొరేట్ పాఠశాలలు కనిపించడం ఒక విషయం. అదే స్థాయి అవకాశాలను మారుమూల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి కల్పించడం అసలు సవాలు. ఒక గిరిజన ప్రాంతంలోని చిన్నారికి మంచి ఉపాధ్యాయుడు దొరకాలి. పర్వత ప్రాంతంలోని విద్యార్థికి డిజిటల్ వనరులు అందాలి. గ్రామీణ బాలికకు సురక్షితమైన టాయిలెట్ ఉండాలి. ప్రతి పాఠశాలలో పుస్తకాలు, ప్రయోగశాలలు, కంప్యూటర్లు, క్రీడా వసతులు అందుబాటులో ఉండాలి. ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి తన పాఠశాలపై గర్వపడే స్థితి రావాలి. మాతృభాషలో బలమైన పునాది కల్పిస్తూ ఆంగ్ల భాషా నైపుణ్యాన్ని పెంచాలి. గణితం, సైన్స్ వంటి విషయాలపై ఆసక్తి పెంచాలి. కళలు, క్రీడలు, సృజనాత్మకతకు స్థానం కల్పించాలి. విద్యార్థులను కేవలం పరీక్షలకు సిద్ధం చేసే విధానం కాకుండా జీవితానికి సిద్ధం చేసే విద్యా వ్యవస్థ కావాలి. ఉపాధ్యాయుల నియామకం, శిక్షణ, పనితీరు, పాఠశాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి అవసరం.



తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థలు కలిసి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ప్రభుత్వ పాఠశాల ఒక ప్రభుత్వ భవనం కాదు.. ఒక గ్రామ భవిష్యత్తును తయారు చేసే కేంద్రం. అక్కడ చదివే ఒక్క విద్యార్థి జీవితాన్ని మార్చగలిగితే ఆ ప్రభావం తరతరాలకు విస్తరిస్తుంది. అందుకే విద్యపై చేసే ఖర్చును ఖర్చుగా కాకుండా దేశ భవిష్యత్తుపై పెట్టుబడిగా చూడాలి.

### • విద్యతో పాటు వైద్యం కూడా హక్కే

విద్య సమస్యను పరిష్కరించాలంటే వైద్య రంగాన్ని కూడా అదే దృష్టితో చూడాలి. పిల్లల చదువుకు కుటుంబాలు భారీగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఎంత ఆందోళనకరమో.. అనారోగ్యం వచ్చినప్పుడు మంచి వైద్యం కోసం కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోవడం కూడా అంతే తీవ్రమైన సమస్య. బలమైన ప్రభుత్వ పాఠశాల ఎంత అవసరమో.. బలమైన ప్రభుత్వ ఆసుపత్రి కూడా అంతే అవసరం. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం లభిస్తే ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. ప్రభుత్వ వైద్య కళాశాలలు బలపడితే వైద్య విద్యలో అవకాశాలు విస్తరిస్తాయి. విద్య, వైద్యం బలమైన ప్రజా వ్యవస్థలుగా నిలిస్తే సాధారణ కుటుంబానికి నిజమైన సామాజిక భద్రత లభిస్తుంది. అమెరికా, బ్రిటన్ వంటి దేశాల వ్యవస్థలను పూర్తిగా అనుసరించాల్సిన అవసరం భారత్‌కు లేదు.

కానీ ప్రాథమిక విద్య ప్రభుత్వ బాధ్యతగా ఉండాలి, స్థానిక సంస్థలకు స్పష్టమైన బాధ్యతలు ఉండాలి, విద్యకు తగిన నిధులు కేటాయించాలి అనే అంశాలను మన పరిస్థితులకు అనుగుణంగా బలోపేతం చేయవచ్చు. కేంద్రం నుంచి రాష్ట్రం వరకు పాలకులు విద్యను కేవలం ఎన్నికల హామీగా చూడకూడదు. ఇది దేశ నిర్మాణానికి సంబంధించిన దీర్ఘకాలిక ప్రాజెక్టుగా చూడాలి. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం మాత్రమే విజయంగా పరిగణించకూడదు. వారు ఏం నేర్చుకుంటున్నారు? వారి నైపుణ్యాలు ఎంత పెరుగుతున్నాయి? ఉన్నత విద్యకు వారు ఎంతవరకు సిద్ధమవుతున్నారు? ఉద్యోగ ప్రపంచంలో పోటీ పడే సామర్థ్యం వారికి ఎంతవరకు వస్తోంది? వంటి ప్రశ్నలకు సమాధానాలు కావాలి. విద్యా వ్యవస్థలో నాణ్యతే ప్రధాన ప్రమాణంగా మారాలి. ప్రభుత్వ కళాశాలలు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కోర్సులను మార్చాలి. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు పరిశోధనలో ముందుండాలి. విద్యార్థులకు ఆవిష్కరణ అవకాశాలు కల్పించాలి. అప్పుడు మాత్రమే విద్య వ్యవస్థ సమాజ మార్పుకు శక్తివంతమైన సాధనంగా మారుతుంది.

### • జ్ఞానదీపం వెలిగిన రోజే నిజమైన స్వాతంత్ర్యం

దేశం అభివృద్ధి చెందుతోందని చెప్పుకోవడం ఒక్కటే సరిపోదు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందుతోందా? ప్రతి కుటుంబానికి అందుబాటులో వైద్యం ఉందా? అనే ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానం దొరికినప్పుడే అభివృద్ధికి అసలు అర్థం వస్తుంది. కార్పొరేట్ పాఠశాలలు ఉండకూడదని ఎవరూ చెప్పడం లేదు. ప్రైవేట్ రంగాన్ని అడ్డుకోవాలని కూడా ఎవరూ కోరడం లేదు. కానీ ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలహీనపరిచి ప్రైవేట్ రంగాన్ని అనివార్యంగా మార్చే పరిస్థితి మాత్రం మారాలి. ఒక గ్రామంలో దేవాలయం అద్భుతంగా ఉంటే.. అదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల కూడా అద్భుతంగా ఉండాలి. దేవాలయంలో భక్తికి గౌరవం ఉంటే.. విద్యాలయంలో జ్ఞానానికి గౌరవం ఉండాలి. పిల్లలకు పుస్తకం, ఉపాధ్యాయుడికి గౌరవం, పాఠశాలకు మౌలిక వసతులు, కుటుంబానికి ఆర్థిక భద్రత లభించినప్పుడే విద్య నిజమైన హక్కుగా మారుతుంది. ప్రభుత్వ బడి పేదల బడి అనే ముద్ర తొలగాలి. ప్రభుత్వ ఆసుపత్రి అంటే చివరి దారి అనే భావన పోవాలి. ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజలకు మళ్లీ నమ్మకం రావాలి. అప్పుడే సామాజిక స్వాతంత్ర్యం బలపడుతుంది. భారత్ విశ్వగురువుగా ఎదగాలంటే ప్రపంచానికి ఉపన్యాసాలు ఇవ్వడం కంటే ముందుగా మన పిల్లల జీవితాలను మార్చాలి. మారుమూల గ్రామంలోని చిన్నారి కూడా నగరంలోని కార్పొరేట్ పాఠశాల విద్యార్థితో సమానంగా పోటీ పడగలిగిన రోజు.. విద్యలో అసలు విప్లవం మొదలైనట్టే. పేదరికం కారణంగా ప్రతిభ ఆగిపోకూడదు. కుటుంబ ఆదాయం తక్కువగా ఉందని పిల్లల కలలు చిన్నవిగా మారకూడదు. విద్య వ్యాపారం కాదు.. హక్కు. ప్రభుత్వ పాఠశాల ప్రత్యామ్నాయం కాదు.. ప్రజాస్వామ్య సమాజానికి బలమైన పునాది. దేవాలయంలో వెలిగే దీపం మన విశ్వాసానికి వెలుగు ఇస్తుంది. విద్యాలయంలో వెలిగే జ్ఞానదీపం దేశ భవిష్యత్తుకు వెలుగు ఇస్తుంది. ఆ జ్ఞానదీపం ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, ప్రతి మారుమూల పాఠశాలలో నిరంతరం వెలిగిన రోజే విద్యకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిన రోజు. అదే రోజు సామాజిక సమానత్వం బలపడుతుంది. అదే రోజు పేద కుటుంబాల పిల్లలకు అవకాశాల తలుపులు పూర్తిగా తెరుచుకుంటాయి. అదే రోజు భారత్ విశ్వగురువు అనే మాటకు నిజమైన అర్థం వస్తుంది.









ప్రకాశం రాజకీయాలను అర్థం చేసుకోవాలంటే ముందుగా ఒంగోలు నేలను అర్థం చేసుకోవాలి. ఈ నేల సాధారణమైనది కాదు. తూర్పున సముద్రం.. పడమరన నల్లమల కొండలు.. మధ్యలో మెట్ట, పల్లె, పొలం.. వాటి మధ్య దశాబ్దాలుగా పెరిగిన రాజకీయ చైతన్యం. చరిత్రలో ఈ ప్రాంతం పుంగి నాడు, కర్మరాష్ట్రం, పాకనాడు వంటి పేర్లతో వివిధ రాజవంశాల పాలనలో కనిపిస్తుంది. శాతవాహనుల నుంచి కాకతీయుల వరకు, విజయనగర సామ్రాజ్యం నుంచి బ్రిటిష్ పాలన వరకు ఈ నేల అనేక రాజకీయ పరిణామాలను చూసింది. 1970 ఫిబ్రవరి 2న గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల నుంచి ప్రాంతాలను విడదీసి ఒంగోలు జిల్లాను ఏర్పాటు చేశారు. 1972లో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జ్ఞాపకార్థం దానికి ప్రకాశం జిల్లా పేరు పెట్టారు. స్వాతంత్ర్యోద్యమంలో టంగుటూరి ప్రకాశం పోషించిన పాత్ర ఈ ప్రాంత రాజకీయ చైతన్యానికి ఒక చారిత్రక పునాది. "ఒంగోలు గిత్త" అనే మాట వినగానే కళ్లముందు నిలిచేది బలమైన దేహం, విశాలమైన ఛాతీ, ఎత్తైన కూబు, గంభీరమైన నడక, వెనక్కి తగ్గని దూకుడు. శాస్త్రీయంగా ఇది ఒంగోలు పశుజాతి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈ దేశీ జాతి పశువులు వ్యవసాయ పనులకు అనువుగా, బలమైన శరీర నిర్మాణంతో ప్రసిద్ధి చెందాయి. కేంద్ర పశుసంవర్ధక శాఖ గణాంకాల్లోనూ ఒంగోలు జాతికి ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే కాలక్రమంలో "ఒంగోలు గిత్త" కేవలం పశుజాతి పేరు కాకుండా బలం, పౌరుషం, మొండితనం, ఎదురు నిలిచే స్వభావం అనే సామాజిక ప్రతీకగా మారింది. రాజకీయ భాషలో ఈ పదానికి మరింత గట్టి అర్థం వచ్చింది. "ఎదురొచ్చిందా.. కొమ్ములు దువ్వుతాడు; దారి అడ్డొచ్చిందా.. కాలు దువ్వుతాడు" అనే నుడికారం తరహాలో ఒంగోలు రాజకీయ నాయకుల పోరాట శైలిని కూడా ఈ గిత్త ప్రతీకతో పోల్చడం సహజమైంది. అందుకే ప్రకాశం రాజకీయాల కథను చదివేటప్పుడు "పార్టీ ఏది?" అనే ప్రశ్నతో పాటు "ఆ పార్టీకి నేలమీద పౌరుషం ఉన్న నాయకుడు ఎవరు?" అనే ప్రశ్న కూడా వేయాల్సిందే.

**ఇంకా చాలా ఉంది!**

### ప్రకాశం రాజకీయాలకు పౌరుషమే పునాది

ప్రకాశం రాజకీయ చరిత్రకు స్వాతంత్ర్యోద్యమం, టంగుటూరి ప్రకాశం పంతుల పోరాట స్ఫూర్తి బలమైన పునాది. ఒంగోలు గిత్త బలం, దూకుడు, వెనక్కి తగ్గని స్వభావానికి ప్రతీకగా మారింది. అదే లక్షణాలు ఇక్కడి రాజకీయాల్లోనూ కనిపిస్తాయి. పార్టీ కంటే నాయకుడి వ్యక్తిగత ప్రభావం, ప్రజలతో అనుబంధం, స్థానిక పట్టు ఎన్నికల ఫలితాలను నిర్ణయించే స్థాయికి చేరాయి.

### పార్టీలకంటే కుటుంబాల ప్రభావం

ప్రకాశం రాజకీయాల్లో కాలక్రమంలో రాజకీయ కుటుంబాలు బలమైన నెట్‌వర్క్‌లుగా ఎదిగాయి. మాగుంట, దామచర్ల, కరణం, గొట్టిపాటి, ఏలూరి వంటి కుటుంబాలు వివిధ నియోజక వర్గాల్లో తమ ముద్ర వేశాయి. అయితే కుటుంబ పేరు ఒక్కటే గెలుపు ఇవ్వదు. పార్టీ బలం, కేడర్, వ్యక్తిగత ఇమేజ్, సామాజిక సమీకరణాలు కలిసి పనిచేసినప్పుడే రాజకీయ పట్టు ఓట్లుగా మారుతుంది.

### అద్దంకి నుంచి ఒంగోలు వరకు పోరు

అద్దంకిలో కరణం-గొట్టిపాటి రాజకీయ పోరు ప్రకాశం రాజకీయ పౌరుషానికి ప్రత్యేక ఉదాహరణ. ఒంగోలులో మాగుంట, బాలినేని, దామచర్ల వంటి నాయకుల ప్రభావం పోటీని మరింత ఆసక్తికరంగా మార్చింది. చీరాలలోనూ పాలేటి రామారావు, రోశయ్య, ఆమంచి, కరణం, మాలకొండయ్య వంటి భిన్న రాజకీయ నేపథ్యాల నాయకులను ఓటర్లు ఆదరించారు. వ్యక్తిగత నాయకత్వానికి ఇక్కడ ప్రత్యేక విలువ ఉంది.

### 2019 నుంచి 2024లో భారీ మలుపు

2019లో పూర్వపు ప్రకాశం జిల్లాలో వైఎస్సార్‌సీపీ 12 స్థానాల్లో 8 గెలుచుకోగా, టీడీపీ 4 స్థానాలకు పరిమితమైంది. 2024లో పరిస్థితి పూర్తిగా మారి టీడీపీ కూటమి 10 స్థానాల్లో విజయం సాధించింది. పర్చూరు, అద్దంకి, ఒంగోలు, కొండెపి వంటి చోట్ల మెజారిటీలు భారీగా పెరిగాయి. గిద్దలూరు, దర్శి, ఎర్రగొండపాలెం ఫలితాలు మాత్రం రాజకీయ పోటీ ఇంకా తెరిచే ఉందని చూపించాయి.

### 2029 పగ్గం ఎవరి చేతిలో?

2026 నాటికి ప్రకాశం రాజకీయాల్లో టీడీపీ కూటమి ఆధిక్యంలో కనిపిస్తున్నా, 2029 ఫలితాలను ఇప్పుడే ఖరారు చేయడం తొందరపాటు. ప్రభుత్వ పనితీరు, స్థానిక ఎమ్మెల్యేల ప్రజాదరణ, కూటమి సమన్వయం, వైఎస్సార్‌సీపీ పునర్వ్యవస్థీకరణ కీలకం కానున్నాయి. చివరికి పార్టీ, కుటుంబం, నాయకుడి పౌరుషం అన్నింటినీ కొలిచి తీర్పు చెప్పేది ప్రకాశం ఓటరే. గిత్తలు రంకెలేసినా పగ్గం మాత్రం ఓటరుదే.



# రంకెలేస్తున్న ఒంగోలు గిత్తలు..

## ఎన్నిక ఏదైనా కాలు దువ్వడమే అసలు లెక్క!






ప్రకాశం రాజకీయ సంస్కృతికి తొలిగా పెద్ద పునాది స్వాతంత్ర్యోద్యమం. అసహకార ఉద్యమం, న్యాయవాదుల నిరసనలు, పన్నుల వ్యతిరేక ఉద్యమాలు వంటి జాతీయోద్యమ కార్యక్రమాల్లో ఈ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు న్యాయవృత్తిని వదిలి జాతీయోద్యమంలోకి దిగడం, ఆయన ధైర్యం, బ్రిటిష్ పాలనను ఎదుర్కొన్న తీరు ఈ నేల రాజకీయ స్వభావంపై ముద్ర వేసింది. అందుకే స్వాతంత్ర్యం తర్వాత చాలాకాలం కాంగ్రెస్ ఈ ప్రాంతంలో సహజమైన రాజకీయ వేదికగా నిలిచింది. అయితే ప్రకాశం రాజకీయాన్ని కాంగ్రెస్ ఒక్కటే నిర్మించలేదు. రైతు ఉద్యమాలు, కమ్యూనిస్టు ప్రభావం, స్థానిక రైతు నాయకత్వం, భూసంబంధమైన సామాజిక శక్తులు కూడా రాజకీయాన్ని మలిచాయి. కందుల ఓబుల్‌రెడ్డి వంటి రైతు నాయకుల ప్రభావం, ప్రాంతీయ అభివృద్ధి కోసం సాగిన ఉద్యమాలు ఈ నేల రాజకీయ స్వరూపాన్ని మరింత ప్రత్యేకం చేశాయి. అంటే ప్రకాశం రాజకీయానికి తొలి నుంచే ఒకే రంగు లేదు... రైతు రంగు, జాతీయవాద రంగు, వర్గ రాజకీయ రంగు, తర్వాత పార్టీ రాజకీయ రంగు అన్నీ కలిసే ఈ నేల రాజకీయ చిత్రాన్ని గీశాయి.

### కుటుంబాలు రంగంలోకి దిగినప్పుడు

కాలం గడిచే కొద్దీ ప్రకాశం రాజకీయాల్లో పార్టీ గుర్తు కంటే వ్యక్తి గుర్తు బలపడింది. అక్కడి నుంచే రాజకీయ కుటుంబాల శకం మొదలైంది. ఒంగోలు కేంద్రంగా మాగుంట కుటుంబం ఒక ముఖ్యమైన ఉదాహరణ. మాగుంట సుబ్బరామిరెడ్డి 1991లో ఒంగోలు లోక్‌సభ నుంచి కాంగ్రెస్ తరఫున గెలిచారు. 1995లో ఆయన హత్యకు గురైన తర్వాత ఆయన భార్య మాగుంట పార్వతమ్మ, తరువాత ఆయన సోదరుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగించారు. శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నుంచి పలు దఫాలు ఎంపీగా ఎన్నికయ్యారు. పార్టీలు మారినా కుటుంబ ప్రభావం వెంట నడవగలదన్న సిద్ధాంతానికి మాగుంట కుటుంబం ప్రకాశం రాజకీయాల్లో ఒక ముఖ్యమైన ఉదాహరణగా నిలిచింది. ఇదే తరహాలో అద్దంకి రాజకీయాల్లో గొట్టిపాటి కుటుంబం, చీరాల--అద్దంకి రాజకీయాల్లో కరణం కుటుంబం, ఒంగోలులో దామచర్ల కుటుంబం, పర్చూరులో ఏలూరి రాజకీయ శక్తి, మార్కాపురం--గిద్దలూరు ప్రాంతాల్లో కందుల, కుందూరు, ముత్తుముల వంటి కుటుంబ--స్థానిక నాయకత్వాలు తమ ముద్ర వేశాయి. అయితే వీటిని ఒకే రకమైన "వారసత్వ రాజకీయ కుటుంబాలు"గా చూడటం కంటే స్థానిక రాజకీయ నెట్‌వర్క్‌ను తరతరాలుగా నిర్మించుకున్న కుటుంబాలు, వ్యక్తులుగా చూడటం సముచితం.

### కరణం-గొట్టిపాటి.. అద్దంకి నేలలో కొమ్ములు దువ్విన పోరు

ప్రకాశం రాజకీయాల్లో వ్యక్తిగత పోరాటం ఎంత తీవ్రంగా ఉంటుందో అద్దంకి ఒక ప్రత్యేక అధ్యాయం. కరణం బలరామకృష్ణమూర్తి 1978లో అద్దంకి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా తన తొలి ఎన్నికను ఎదుర్కొన్నారు. ఆ తర్వాత ఆయన రాజకీయ ప్రయాణం చీరాల, అద్దంకి ప్రాంతాలపై ప్రభావం చూపింది. మరోవైపు గొట్టిపాటి రవికుమార్ అద్దంకి రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థావరాన్ని నిర్మించుకున్నారు. ఆయన 2004లో మార్టూరు నుంచి, 2009 నుంచి అద్దంకి నుంచి వరుసగా రాజకీయ ప్రస్థానం కొనసాగించారు. 2014లో వైఎస్సార్‌సీపీ తరఫున గెలిచి, 2019, 2024లో టీడీపీ తరఫున విజయం సాధించారు. ఈ పరిణామాలు ఒక విషయాన్ని చెబుతున్నాయి... ప్రకాశం రాజకీయాల్లో పార్టీ మారవచ్చు.. జెండా మారవచ్చు.. కానీ స్థానికంగా నిర్మించిన వ్యక్తిగత బలం ఒక్కరోజులో మాయమవదు. అందుకే అద్దంకి రాజకీయ పోరు ఎన్నో సందర్భాల్లో పార్టీ పోరాటం కంటే వ్యక్తుల పోరాటంగా కనిపించింది. రెండు గిత్తలు ఒకే గడపలోకి దిగితే దుమ్ము రేగక మానదు అన్నట్టుగా ఇక్కడి రాజకీయాలు ఎన్నోసార్లు రంకెలేశాయి.

### 2019.. జగన్ గాలి మధ్య కూడా గట్టిగా నిలిచిన గిత్తలు

2019 ఎన్నికలు ప్రకాశం రాజకీయ చరిత్రలో మరో కీలక మలుపు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ప్రభంజనం వీచినా, పూర్వపు ప్రకాశం జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ 8, టీడీపీ 4 స్థానాలు గెలుచుకున్నాయి. అయితే ఈ ఫలితాల్లోనే భవిష్యత్ రాజకీయాల విత్తనాలు కనిపించాయి. 2019లో వైఎస్సార్‌సీపీ వైపు వాలిన ప్రకాశం రాజకీయ తూకం 2024లో ఒక్కసారిగా తిరిగింది. 12 స్థానాల్లో 10 టీడీపీ.. 2 వైఎస్సార్‌సీపీ. అంటే పార్టీ ఓటు మాత్రమే మారలేదు. నియోజకవర్గాల రాజకీయ నాడి మారింది. 2019--2024 మధ్య జరిగిన మార్పును కేవలం "జగన్ ఓడిపోయాడు.. చంద్రబాబు గెలిచాడు" అనే రెండు వాక్యాల్లో బంధించలేం. అంకెల్లో మరో కథ ఉంది. పర్చూరులో ఏలూరి 1,647 మెజారిటీని 24,013కి పెంచుకున్నారు. అద్దంకిలో గొట్టిపాటి 12,991 నుంచి 24,890కు వెళ్లారు. ఒంగోలులో టీడీపీ 22,245 ఓట్ల ఓటమి నుంచి 34,026 ఓట్ల విజయానికి దూసుకెళ్లింది. కొండెపిలో 1,024 మెజారిటీ 24,756కి పెరిగింది. కనిగిరిలో 2019 వైఎస్సార్‌సీపీకి 40,903 ఆధిక్యం ఉండగా 2024లో టీడీపీ 14,604 మెజారిటీతో గెలిచింది. మార్కాపురంలో 18,667 వైఎస్సార్‌సీపీ ఆధిక్యం 13,979 టీడీపీ ఆధిక్యంగా మారింది. అయితే ఈ లెక్కలన్నింటినీ కలిపి "ప్రకాశం మొత్తం టీడీపీ కోట" అని చెప్పడం కూడా తొందరపాటు. ఎందుకంటే గిద్దలూరు 973, దర్శి 2,456, ఎర్రగొండపాలెం 5,200 వంటి ఫలితాలు నేల ఎంత ద్రవంగా ఉందో చెబుతున్నాయి. పైగా 2024లో గెలిచిన అభ్యర్థుల్లో కొందరి వ్యక్తిగత బలం కూడా ఫలితాన్ని ప్రభావితం చేసింది. అందుకే ప్రకాశంలో పార్టీకి ఓటు పడుతుంది.. కానీ అభ్యర్థిని చూసి ఓటు మరింత బలపడుతుంది అన్న రాజకీయ సూత్రం పనిచేస్తోంది.

### ఒంగోలు.. రాజకీయ పౌరుషానికి ప్రధాన అడ్డా

పూర్వపు ప్రకాశం జిల్లా రాజకీయాలను ఒక కేంద్రమైన బిందువులోకి తీసుకురావాలంటే అది ఒంగోలు. ఇది జిల్లా కేంద్రం మాత్రమే కాదు.. రాజకీయ కుటుంబాల, వ్యాపార వర్గాల, సామాజిక శక్తుల, పాత కాంగ్రెస్ వారసత్వం, టీడీపీ బలం, వైఎస్సార్‌సీపీ ప్రభావం అన్నీ కలిసే రాజకీయ అడ్డా. ఒకవైపు మాగుంట కుటుంబం లోక్‌సభ రాజకీయాల్లో తన ముద్ర వేసింది. మరోవైపు బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు అసెంబ్లీ రాజకీయాల్లో దీర్ఘకాల ప్రభావం చూపారు. 2024లో దామచర్ల జనార్దన్ 1,18,800 ఓట్లు, 34,026 మెజారిటీతో గెలవడం ఈ పోటీ ఎంత గట్టిదో చూపించింది. ఇక్కడే "ఒంగోలు గిత్త" అనే రూపకం రాజకీయంగా అర్థవంతమవుతుంది. గిత్తకు రంగు ఏదైనా.. కొమ్ములు దువ్వినప్పుడు ఎదురుగా ఉన్నదే సవాల్. ఒంగోలు రాజకీయాల్లోనూ అదే కనిపిస్తుంది. ఒక నాయకుడి వెనుక కుటుంబం ఉండవచ్చు.. పార్టీ ఉండవచ్చు.. సామాజిక బలం ఉండవచ్చు.. కానీ ఎన్నికల బరిలో చివరకు అతని వ్యక్తిగత రాజకీయ పౌరుషమే పరీక్షకు వస్తుంది. అందుకే ఒంగోలు రాజకీయాల్లో పార్టీ మారితే జెండా మారుతుంది.. కానీ ప్రత్యర్థి మారడు... నిన్నటి పోరు రేపటి పోరుకు బీజం వేస్తుంది.

### మాగుంట.. దామచర్ల.. బాలినేని.. మూడు పేర్లు, మూడు రాజకీయ శైలులు

ఒంగోలు రాజకీయ పరిణామాన్ని మూడు ప్రధాన రాజకీయ ధోరణులతో చూడొచ్చు. మాగుంట కుటుంబం దీర్ఘకాలిక సంస్థాగత, పార్లమెంటరీ రాజకీయ ప్రభావానికి ప్రతీక. బాలినేని శ్రీనివాసరెడ్డి వైఎస్సార్ కుటుంబ రాజకీయ అనుబంధం, వ్యక్తిగత కేడర్ నిర్మాణానికి ప్రతీకగా నిలిచారు. దామచర్ల కుటుంబం టీడీపీ రాజకీయ స్థావరానికి అనుసంధానమైన శక్తిగా ఎదిగింది. మాగుంట శ్రీనివాసులురెడ్డి 2019లో వైఎస్సార్‌సీపీ నుంచి ఒంగోలు ఎంపీగా గెలిచి, 2024లో టీడీపీ తరఫున మళ్లీ ఒంగోలు ఎంపీగా గెలవడం ఒక కుటుంబ రాజకీయ శక్తి పార్టీ సరిహద్దులను ఎలా దాటగలదో చూపించే ఉదాహరణ. ఇది ప్రకాశం రాజకీయాల్లో కొత్త విషయం కాదు. ఇక్కడ "పార్టీకి నాయకుడు" కంటే "నాయకుడికి పార్టీ" అనే భావన కొన్ని నియోజకవర్గాల్లో బలంగా పనిచేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే 2024 తర్వాత ఈ సమీకరణంలో మరో మార్పు వచ్చింది. కూటమి రాజకీయాలు వ్యక్తిగత నాయకత్వాలను ఒక పెద్ద ఎన్నికల గొడుగు కిందకు తీసుకొచ్చాయి. దీంతో స్థానిక నాయకుడి బలం.. కూటమి ఓటు అనే కలయిక టీడీపీకి అనేక చోట్ల ప్రయోజనం చేకూర్చింది. ప్రకాశం రాజకీయాల్లో కుటుంబాల ప్రభావం ఉన్నది నిజం. కానీ కుటుంబం ఒక్కటే గెలిపించదు. పార్టీ గుర్తు ఒక్కటే గెలిపించదు. డబ్బు, కేడర్, కుల సమీకరణ, వ్యక్తిగత ఇమేజ్, ప్రభుత్వ పనితీరు, స్థానిక సమస్యలు, అభ్యర్థి అందుబాటు... ఇవన్నీ కలిసినప్పుడే గెలుపు అనే రథం కదులుతుంది. అందుకే 2019లో 81 వేలకుపైగా మెజారిటీ ఇచ్చిన గిద్దలూరు 2024లో 973 ఓట్లకు కుదిరింది. 2019లో 39,057 మెజారిటీ ఇచ్చిన దర్శి 2024లో 2,456కు పడిపోయింది. 2019లో 31,632 ఆధిక్యం ఇచ్చిన ఎర్రగొండపాలెం 2024లో 5,200కు చేరింది. అంటే ప్రకాశం ఓటరు ఒకసారి మెడలో వేసుకున్న పార్టీ కండువాను జీవితాంతం ఉంచుకునే వాడు కాదు. గెలిచినవాడిని మళ్లీ గెలిపిస్తాడు.. కానీ పని లేకపోతే పక్కకు నెడతాడు. ఓడినవాడిని మళ్లీ లేపుతాడు.. కానీ నమ్మకం లేకపోతే దూరం పెడతాడు. ఇదే ప్రకాశం రాజకీయాల అసలు పౌరుషం.

### చీరాలలో రసవత్తరంగా రాజకీయం

చీరాల నియోజకవర్గంలో పోటీ ఎప్పుడూ ఆసక్తికరంగా ఉంటుంది. ఇక్కడ్నుంచి హేమాహేమీలు ఎన్నికల్లో విజయం సాధించారు. 1994లో విజయం సాధించిన పాలేటి రామారావు నాడు ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు చేపట్టగా ఆ తర్వాత రెండోసారి కూడా ఆయన విజయం సాధించారు. ఆ తర్వాత ఇక్కడ్నుంచి మాజీ సీఎం రోశయ్య విజయం సాధించారు. ఇక్కడ్నుంచి గెలిచిన తర్వాత 2004లో ఆయన వైఎస్ కేబినెట్‌లో కీలక ఆర్థిక మంత్రిగా పనిచేసి, ఆ తర్వాత ఆయన కాలం చేసిన తర్వాత కొన్నాళ్లు ముఖ్యమంత్రిగానూ వ్యవహరించారు. ఇక ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకూడదని భావించిన రోశయ్య స్థానంలో ఇక్కడ్నుంచి 2009లో ఆమంచి కృష్ణమోహన్ అనూహ్యంగా విజయం సాధించారు. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో టీడీపీ-వైసీపీని కాదని ఆయన స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి సంచలనం సృష్టించారు. ఆ తర్వాత 2019లో ఇక్కడ్నుంచి కరణం బలరామకృష్ణమూర్తి విజయం సాధించగా, తాజాగా జరిగిన అంటే 2024 ఎన్నికల్లో ఇక్కడ్నుంచి మద్దులూరి మాలకొండయ్య విజయం సాధించారు. బయట నుంచి వచ్చిన వ్యక్తులను గెలిపించిన చరిత్ర చీరాలకు ఆనవాయితీగా వస్తోందన్న విమర్శ ఉన్నప్పటికీ ఇక్కడి ఓటరు టీడీపీకి మద్దతుగా నిలుస్తున్నారన్న భావన గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను చూసినప్పుడు అర్థమవుతుంది.

### 2026 నుంచి 2029.. గిత్తలు ఎటు రంకెలేస్తాయి?

2026 నాటికి పూర్వపు ప్రకాశం జిల్లా రాజకీయ పటంలో టీడీపీ కూటమి స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. 2019లో 12 స్థానాల్లో 4 మాత్రమే గెలిచిన టీడీపీ, 2024లో 10 స్థానాలకు చేరుకుంది. మరోవైపు వైఎస్సార్‌సీపీ 8 నుంచి 2 స్థానాలకు పడిపోయింది. ఈ సంఖ్యలు ప్రస్తుత రాజకీయ బలాబలాలను అర్థం చేసుకోవడానికి బలమైన ఆధారం. కానీ 2029కు ఇదే ఫలితం పునరావృతమవుతుందని ఇప్పుడే తీర్పు చెప్పడం రాజకీయ అజ్ఞానం. ఎందుకంటే ప్రకాశం నేల "గాలి చూసి గడ్డి తినే" నేల కాదు; గాలి ఏ దిశలో వీచినా ముందుగా నేల వాసన చూసే ఓటరు ఇక్కడ ఉన్నాడు. ప్రభుత్వ పనితీరు ఎలా ఉంటుంది? స్థానిక ఎమ్మెల్యేలు ప్రజలకు ఎంత దగ్గరగా ఉంటారు? కూటమి ఐక్యత ఎలా ఉంటుంది? టీడీపీ-జనసేన-బీజేపీ మధ్య స్థానిక సమన్వయం ఎంత బలంగా ఉంటుంది? వైఎస్సార్‌సీపీ తన కేడర్‌ను తిరిగి ఎలా సమీకరిస్తుంది? యువత, రైతులు, ఉద్యోగార్థులు, మహిళలు, పేదలలో ఏ పార్టీపై నమ్మకం పెరుగుతుంది? ఇవే 2029 గెలుపు ఓటములను నిర్ణయించే అంశాలు. ప్రస్తుత లెక్కల్లో పర్చూరు, అద్దంకి, ఒంగోలు, కొండపి, కందుకూరు, సంతనూతలపాడు వంటి స్థానాల్లో టీడీపీ బలం గట్టిగా కనిపిస్తోంది. చీరాల, మార్కాపురం, కనిగిరి పోటీకి తెరచి ఉంచాల్సిన సీట్లు. గిద్దలూరు, దర్శి, ఎర్రగొండపాలెం మాత్రం ఏ పార్టీకి పూర్తిగా సొంతం కాని రాజకీయ అఖాడాలుగా కనిపిస్తున్నాయి.

### చివరికి.. రంకె వేసేది ఎవరు?

ప్రకాశం రాజకీయ కథను ఒకే వాక్యంలో చెప్పాలంటే ఇది పార్టీల కథ కాదు.. పౌరుషం ఉన్న నాయకుల కథ; ఇది కుటుంబాల కథ కాదు.. కుటుంబ బలాన్ని ఓటు బలంగా మార్చుకున్న నాయకుల కథ.. ఇది కులాల కథ కాదు.. ప్రతి ఎన్నికలో కొత్త లెక్కలు వేసే ఓటరు కథ. ఒంగోలు గిత్తను గమనిస్తే ఒక విషయం తెలుస్తుంది. అది ఎప్పుడూ పరుగెత్తదు. ముందుగా నేల చూస్తుంది.. ప్రత్యర్థిని చూస్తుంది.. తన శక్తిని అంచనా వేస్తుంది.. ఆ తర్వాతే రంకెలేస్తుంది. ప్రకాశం ఓటరు కూడా దాదాపు అలానే వ్యవహరిస్తున్నాడు. ఎన్నికల ముందు నినాదాలను వింటాడు. నాయకుల పౌరుషాన్ని కొలుస్తాడు. కుటుంబ ప్రభావాన్ని గమనిస్తాడు. పార్టీ బలాన్ని అంచనా వేస్తాడు. చివరికి తన ఓటుతో తీర్పు చెబుతాడు. అందుకే **2029 ప్రకాశం రాజకీయ పోరును ఇప్పుడే ఒక పార్టీ ఖాతాలో రాసేయడం తొందరపాటు. 2024లో టీడీపీ కూటమి గిత్తలు గట్టిగా రంకెలేశాయి. 2029లో అదే దూకుడు కొనసాగుతుందా? లేక వైఎస్సార్‌సీపీ గిత్తలు కొమ్ములు పదును పెడతాయా?** అన్నదే అసలు ప్రశ్న. ఒంగోలు గిత్తకు పౌరుషం సహజం.. ప్రకాశం ఓటరుకు రాజకీయ చైతన్యం సహజం. అందుకే ఇక్కడ ఎన్నిక అంటే కేవలం బ్యాలెట్ బాక్స్ కాదు.. పాత పగలూ, కొత్త పగ్గాలూ, కుటుంబాల పరపతీ, పార్టీల పట్టు, నాయకుల నడక, ప్రజల నమ్మకం.. అన్నీ ఒకే అడ్డా లోకి దిగే సమరం. గిత్తలు ఎన్ని రంకెలేసినా.. కొమ్ములు ఎన్ని దువ్వినా.. చివరి పగ్గం మాత్రం ఓటరు చేతిలోనే ఉంటుంది. అదే ప్రకాశం రాజకీయ పౌరుషం. అదే ఒంగోలు గిత్తల అసలు గాథ.




# జైస్వాల్ వివాదంపై కోచ్ కీలక వ్యాఖ్యలు

## ఫెర్నాండోతో ఘర్షణపై స్పందించిన కోటక్

శ్రీలంకతో రెండో టెస్టులో భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్, పేసర్ అసిత ఫెర్నాండో మధ్య చోటుచేసుకున్న వివాదంపై టీమిండియా బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ స్పందించారు. తొలి సెషన్‌లో 45 పరుగుల వద్ద జైస్వాల్‌ను ఫెర్నాండో ఔట్ చేసిన తర్వాత అతడికి సెండ్‌ఆఫ్ ఇవ్వడంతో జైస్వాల్ వెనక్కి తిరిగి పేసర్‌తో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో జైస్వాల్ హెల్మెట్ ఫెర్నాండో నుదిటికి తగలడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. శ్రీలంక కెప్టెన్ జోక్యం చేసుకుని ఇద్దరినీ దూరం చేశాడు. ఈ ఘటనపై కోటక్ మాట్లాడుతూ.. ప్రత్యర్థి ఆటగాళ్లు ఏదైనా వ్యాఖ్య చేసి ఉండొచ్చని, అందుకే జైస్వాల్ ఆవేశానికి గురై ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఆటలో ఉద్రిక్తత పెరిగిన సమయంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవచ్చని చెప్పారు. అయితే జైస్వాల్ ప్రత్యర్థి ఆటగాడికి అంత దగ్గరగా వెళ్లకూడదని స్పష్టం చేశారు. ఈ ఘటన ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ పరిధిలోకి వచ్చే అవకాశం ఉంది. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే మందలింపు, మ్యాచ్ ఫీజులో కోత, డీమెరిట్ పాయింట్లు వంటి చర్యలు ఉండొచ్చు.

# నేడు బ్యాటింగ్‌కు రిషభ్ పంత్

## వెల్లడించిన టీమిండియా కోచ్

శ్రీలంకతో కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు టీమిండియాకు కీలక పరిణామం ఎదురైంది. భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ గాయంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. శ్రీలంక పేసర్ లహిరు కుమార వేసిన బంతి పంత్ ఎడమ మణికట్టుకు బలంగా తగిలింది. నొప్పి తగ్గకపోవడంతో ఫిజియో చికిత్స అందించినా పంత్ బ్యాటింగ్ కొనసాగించలేకపోయాడు. 15 బంతులు ఎదుర్కొని మూడు పరుగులు చేసిన అనంతరం మైదానం వీడాడు. ఆయన స్థానంలో రవీంద్ర జడేజా బ్యాటింగ్‌కు వచ్చాడు. పంత్ గాయం గురించి భారత బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. రెండో రోజు అవసరమైతే పంత్ తిరిగి బ్యాటింగ్ చేయడానికి సిద్ధంగా ఉంటాడని స్పష్టం చేశారు. దీంతో అభిమానుల్లో నెలకొన్న ఆందోళనకు తెరపడింది. పంత్ గాయపడిన సమయంలో భారత్ 300/5తో తొలి రోజు ఆట ముగించింది. మరోవైపు దేవదత్ పడిక్కల్ అద్భుత శతకంతో ఆకట్టుకున్నాడు. దీంతో రెండో రోజు పంత్ మళ్లీ క్రీజులోకి వస్తాడా అనే ఆసక్తి నెలకొంది.





# శ్రీలంక గడ్డపై దేవదత్ చరిత్ర

## రికార్డుల మోత మోగించిన పడిక్కల్

శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో భారత బ్యాటర్ దేవదత్ పడిక్కల్ మరో శతకంతో చరిత్ర సృష్టించాడు. తొలి టెస్టులోనూ సెంచరీ సాధించిన పడిక్కల్.. రెండో మ్యాచ్‌లోనూ అదే జోరును కొనసాగించాడు. 193 బంతుల్లో 117 పరుగులు చేసిన అతడు 12 ఫోర్లతో ఆకట్టుకున్నాడు. వరుసగా రెండో టెస్టులో శతకం బాదడంతో భారత జట్టుకు కీలక పరుగులు అందించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. గిల్ 50 పరుగుల వద్ద ఔటయ్యాడు. పడిక్కల్ ఇన్నింగ్స్‌తో మ్యాచ్ తొలిరోజు భారత్ భారీ స్కోరు దిశగా సాగింది.

### 27 ఏళ్ల రాహుల్ ద్రవిడ్ రికార్డు బద్దలు

ఈ అద్భుత ప్రదర్శనతో పడిక్కల్ అరుదైన ప్రపంచ రికార్డును నమోదు చేశాడు. శ్రీలంకలో రెండు టెస్టుల సిరీస్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేసిన విదేశీ ఆటగాడిగా అత్యధిక పరుగులు సాధించిన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఇప్పటివరకు 307 పరుగులతో స్టీఫెన్ ఫ్లెమింగ్ పేరిట ఉన్న రికార్డును అధిగమించి దేవదత్ 328 పరుగులకు చేరుకున్నాడు. అంతేకాదు, శ్రీలంకలో రెండు టెస్టుల సిరీస్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ రెండు శతకాలు సాధించిన తొలి విదేశీ ఆటగాడిగా నిలిచాడు. భారత్ తరఫున రెండు టెస్టుల విదేశీ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన రాహుల్ ద్రవిడ్ 321 పరుగుల 27 ఏళ్ల రికార్డును కూడా పటిదార్ అధిగమించాడు.

# నేటి నుంచి టాక్సిక్ బుకింగ్స్

కన్నడ స్టార్ హీరో యష్ నటించిన భారీ యాక్షన్ చిత్రం 'టాక్సిక్'పై తెలుగు రాష్ట్రాల్లోనూ ఆసక్తి పెరుగుతోంది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కియారా అద్వానీ, నయనతార, రుక్మిణీ వసంత్, తారా సుతారియా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే కన్నడ, హిందీ భాషల్లో బుకింగ్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించగా, తెలుగు వెర్షన్ టికెట్ బుకింగ్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇటీవల నిర్వహించిన తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు కూడా మంచి స్పందన రావడంతో తెలుగు మార్కెట్‌లో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ కీలక ప్రకటన చేశారు. తెలుగు రాష్ట్రాల్లో 'టాక్సిక్' పూర్తి స్థాయి బుకింగ్స్‌ను ఆగస్టు 24 నుంచి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దీంతో యష్ సినిమాకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి ఆదరణ లభిస్తుందన్న ఆసక్తి నెలకొంది. రవి బస్రూర్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని యష్, కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించారు.

# టాక్సిక్ పాత్ బ్రేకింగ్ మూవీ

## పాన్ వరల్డ్ సినిమా అనుభవం.. మూవీపై యశ్ అంచనాలు

హైదరాబాద్‌లో జరిగిన 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' గ్రాండ్ ప్రీ రిలీజ్ వేడుకలో రాకింగ్ స్టార్ యశ్ సినిమాపై భారీ అంచనాలు పెంచారు. గీతు మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, తారా సుతారియా, హుమా ఖురేషి కీలక పాత్రల్లో నటించారు. ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం ప్రేక్షకులకు మైండ్ బ్లోయింగ్ అనుభూతిని అందిస్తుందని యశ్ తెలిపారు. 'కేజీఎఫ్' తర్వాత తెలుగు ప్రేక్షకులు తనపై చూపించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలిపారు. భాష, ప్రాంతాల సరిహద్దులను దాటి భారతీయ సినిమా ప్రపంచ స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. యువత తమపై నమ్మకం పెట్టుకుని లక్ష్యాల సాధనకు కష్టపడాలని సూచించారు.

### యూనిట్ నమ్మకంతో భారీ అంచనాలు

'టాక్సిక్'లో దేశంలోని అత్యుత్తమ సాంకేతిక నిపుణులు, నటీనటులు పనిచేశారని యశ్ వెల్లడించారు. రవి బస్రూర్ సంగీతం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చెప్పారు. నిర్మాత కేవీఎన్ భారీ విజన్‌తో చిత్రాన్ని నిర్మించారని, ప్రతి ఫ్రేమ్‌లో తమ కష్టం కనిపిస్తుందని తెలిపారు. దర్శకురాలు గీతు మోహన్‌దాస్ కథను



అద్భుతంగా తెరకెక్కించారని ప్రశంసించారు. తెలుగు రాష్ట్రాల్లో సినిమాను విడుదల చేస్తున్న దిల్ రాజు, ఆయన బృందానికి యశ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కియారా అద్వానీ, హుమా ఖురేషి, రుక్మిణి వసంత్ కూడా తెలుగు ప్రేక్షకుల ఆదరణ కోరారు. ఈ సినిమా భారతీయ చిత్ర పరిశ్రమను పాన్ వరల్డ్ స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నంలో కీలక అడుగుగా నిలుస్తుందని చిత్రబృందం విశ్వాసం వ్యక్తం చేసింది.

# ఇరుముడితో రవితేజకు లాభాల పంట

## చాన్నాళ్ల తర్వాత మాస్‌కు సూపర్ హిట్

మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద మంచి స్పందన అందుకుంటుండటంతో ఆయనకు ఈ సినిమా డీల్ భారీగా కలిసొచ్చినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సమాచారం ప్రకారం రవితేజకు పారితోషికంగా సుమారు రూ.8 కోట్లు అందడంతో పాటు నైజాం థియేట్రికల్ హక్కులను కూడా తన రెమ్యునరేషన్‌లో భాగంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాకు వస్తున్న పాజిటివ్ టాక్, పెరుగుతున్న వసూళ్ల నేపథ్యంలో నైజాం హక్కుల విలువ కనీసం రూ.20 కోట్ల వరకు ఉండొచ్చని అంచనా. అదే జరిగితే రవితేజకు ఈ ఒక్క సినిమా ద్వారా ఇప్పటికే దాదాపు రూ.28 కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. సినిమా రన్ మరింత బలంగా కొనసాగితే ఈ మొత్తం మరింత పెరిగే అవకాశముంది.

### నిర్మాతలకు కూడా సేఫ్ మోడల్

'ఇరుముడి' నిర్మాణ వ్యయం, ప్రచార ఖర్చులు, వడ్డీలతో కలిపి సుమారు రూ.42 కోట్ల వరకు ఉంటుందని సమాచారం. ఇతర ప్రాంతాల థియేట్రికల్ హక్కులను కూడా నిర్మాతలు పరిమిత ధరలకు విక్రయించినట్లు తెలుస్తోంది. ఓటీటీ, శాటిలైట్, ఇతర హక్కుల ద్వారా వచ్చే ఆదాయం నిర్మాతలకు అదనపు బలంగా మారనుంది. స్టార్ హీరోలకు భారీ పారితోషికం చెల్లించే బదులు, ప్రాంతీయ హక్కుల్లో వాటా ఇవ్వడం నిర్మాతలకు కూడా రిస్క్ తగ్గించే విధానంగా మారొచ్చు. గత కొంతకాలంగా వరుస ఫలితాలతో ఇబ్బందులు ఎదుర్కొన్న రవితేజకు 'ఇరుముడి' మంచి వాణిజ్య అవకాశాన్ని అందించినట్లు కనిపిస్తోంది. సినిమా సక్సెస్ అయితే ఇదే తరహా బిజినెస్ మోడల్‌ను ఆయన కొనసాగిస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది.







# విశ్వనాథ్ అండ్ సన్స్ మరో మైల్ స్టోన్

## 500 కోట్లతో సూర్య కెరీర్లో అరుదైన ఫీట్

### సూర్య ఖాతాలో భారీ రికార్డు

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో మమితా బైజు కథానాయికగా నటించారు. సూర్య గత చిత్రం 'కరుప్పు'తో మంచి విజయాన్ని అందుకున్న తర్వాత క్లాస్ కథాంశంతో వచ్చిన ఈ సినిమాపై మొదట్లో కొంత సందేహం వ్యక్తమైనా.. విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన లభించింది. తొలి వారంలోనే అంచనాలను మించి వసూళ్లు సాధించిన ఈ చిత్రం తాజాగా మరో కీలక మైలురాయిని అందుకుంది. సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు మేకర్స్ ప్రకటించారు. దీంతో ఈ ఏడాది సూర్య నటించిన సినిమాల మొత్తం గ్రాస్ వసూళ్లు రూ.500 కోట్ల మార్క్‌ను దాటినట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఒకే ఏడాదిలో ఈ స్థాయి వసూళ్లు సాధించడం సూర్య కెరీర్‌లో అరుదైన ఘనతగా నిలిచింది. జాతీయ స్థాయిలోనూ సూర్య మార్కెట్‌పై ఈ విజయాలు ప్రభావం చూపుతున్నాయి. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని సూర్య, నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు.

This newspaper is Owned and Published by **GUNDEBOINA VENKANNA** from 2-7-76, GURUKRUPA COMPLEX, UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500047. Phone Number: 9440906108.
Editor: **GUNDEBOINA VENKANNA** and Printed at 1-5-431/20/4, JONNABANDA, OLD ALWAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500010.
PRGI REGD No.: **TGBIL/26/A6717**. www.rajyasamskarana.com.